నవతెలంగాణ మెదక్

నమ్మదగిన తెలుగు దినపత్రిక

1

శనివారం | 07 డిసెంబర్ 2024 | www.navatelangana.com

అల్మాయిపేటలో ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-జోగిపేట



ఆందోల్ మండలంలోని అల్మాయిపేటలో పశు గణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ అద్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, లేగ దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా ఆందోల్ మండలం పశువైద్యాదికారి డా.విహారికా మాటాడుతూ.. పశువులకు సకాలంలో ఎద లక్షణాలు గుర్తించి ఎద సూదులు వేయించుకోవాలన్నారు. అలాగే దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు తాగించాలని సూచించారు. గోపాలమిత్ర సూపర్ వైజర్ సి.అర్జునయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం ద్వారా ఆడదూడల ఉత్పత్తికి సబ్సిడీ ఇవ్వడం జరిగిందన్నారు. పాడి అభివృద్ధి చెందాలంటే ఆడదుడ నిర్ధారణ సూదులు వేయించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.అనీషా బేగం,గోపాలమిత్రులు నాగరాజు, రాజిరెడ్డి,శంకరయ్య, కె.ఆర్ ప్రభు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సదాశివపేట



కల్తీ ఆహార పదార్థాలను విక్రయి స్తున్న స్వీట్‌హౌస్, హెూటల్స్, బేకరీల పైన తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సదాశివపేట మున్సిపల్ కమిషనర్‌కు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లా డుతూ.. సదాశివపేట బస్టాండ్ పక్కన ఉన్న శ్రీ బాలాజీ దినేష్ కుమార్ స్వీట్‌హౌస్ వారు కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. సదరు స్వీట్‌హౌస్ యజమాన్యంపై జిల్లా ఆహార కల్తీ నిరోధక అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని స్వయాన ఆరోగ్య శాఖ మంత్రి చెప్పినా.. అధికారులు మాత్రం తనిఖీలు చేయడంలో మీనమేషాలు వేస్తున్నార న్నారు. వెంటనే అధికారులు ఆఫీసులను, వీడి స్వీట్‌హౌస్‌లను, బేకరీలను, హెూటల్స్ పైన తనిఖీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ నాయకులు ప్రశాంత్, నీలం మల్లేశం పాల్గొన్నారు.

బాల్య వివాహం నిలుపుదల..

నవతెలంగాణ-ఝరాసంగం

పదిహేడు ఏండ్లు ఉన్న ఓ బాలికకు శుక్రవారం రోజున రహస్యంగా వివాహం జరిపిస్తుండగా అధికారులు అడ్డుకుని నిలిపివేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ అనిత కుమారి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం చిల్కేపల్లి గ్రామానికి చెందిన మంగలి బాలకృష్ణకు కోహిర్ మండలానికి చెందిన 17ఏండ్ల బాలికతో వివాహం జరిపించడానికి నిశ్చయించారు. చిల్కేపల్లి గ్రామ పంచాయతీలోని యువకుడి ఇంటిదగ్గర వివాహం జరపడానికి ఏర్పాట్లు చేశారు. అయితే డీజీ కంట్రోల్ రూమ్ నుంచి సమాచారం మేరకు రెవెన్యూ, ఐసిడిఎస్ అధికారులు పోలీసులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పెండ్లిని అడ్డుకున్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని పోలీస్ స్టేషనకు తరలించారు. అనంతరం బాలికను సంగారెడ్డి సఖి కేంద్రానికి తరలించారు.

నాగిరెడ్డిని అభినందించిన టీజీఐడీసీ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన నాగిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన మొహమ్మద్ వసీంను టీజీఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్ అభినందించారు. జహీరాబాద్‌లోని తన్వీర్ నివాసంలో గోవర్ధన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డితో కలిసి వారు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుదుపుదిన్, అత్తర్ గౌరీ, రాజు రాములు తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన్‌ను పరామర్శించిన మొహమ్మద్ తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని షేకాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జనార్ధన్ సోదరి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న టీజీఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్.. శుక్రవారం షేకాపూర్ గ్రామానికి వెళ్లి జనార్ధన్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి.. మనోధైర్యం కల్పించారు. ఆయనతోపాటు షేకాపూర్ కాంగ్రెస్ నాయకులు షాబుద్దీన్ ,చెష్మోదిన్ ,మహమ్మద్ రఫ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



గుంతల రోడ్లను బాగు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గుంతలమైన రోడ్లను వెంటనే బాగు చేయాలని, బీటీ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంగారెడ్డి గణేష్ నగర్‌లో శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాదిగా జిల్లా వ్యాప్తంగా అనేక రోడ్లు గుంతల మయమై ప్రజలు, రైతులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో చెరకు, వడ్లు, పత్తి సీజన్ ప్రారంభమై.. రోడ్లు బాలేకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. నేషనల్ హైవే రోడ్లు, సదాశివపేట నుండి సింగూరు, ఇతర గ్రామాల రోడ్లు, దౌలతాబాద్ గణేష్ గడ్డ రోడ్డు,కంకోల్ రాయికోడ్ రోడ్, ఇంద్రేశం వీటితో పాటు అనేక రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. వెంటనే దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టి.. అవసరం ఉన్న చోట నూతన రోడ్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణ, ప్రసన్న, సురేష్, మహేష్, సాయిలు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.




టీఎస్‌యూటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 8,9 తేదీల్లో నారాయణఖే డ్‌లోని సాయిబాబా ఫంక్షన్ హాల్ జరగనున్న టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులతో మహాసభల పోస్టర్ ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాసభల్లో విద్యారంగ సమస్యల పట్ల, నూతన జాతీయ విద్యా విధానం అమలు తీరుతెన్నులు, తదితర అంశంపై చర్చిస్తారన్నారు. ఉపాధ్యాయ సమస్యల పై చర్చించి ప్రభుత్వానికి నివేదిస్తా రన్నారు. ముఖ్య వక్తలుగా మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగే శ్వర్, టీఎస్‌య ూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే. జంగయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి హాజరవుతారన్నారు. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి .కమలాకర్ రావు, ఎం.సుచరిత, నాయకులు సూర్యనారాయణ శర్మ, శ్రీనివాస్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు



నవతెలంగాణ-జహీరాబాద్

ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్, బీఆర్ఎస్ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. హైదరాబాదులోని ట్యాంక్‌బండ్ వద్ద శుక్రవారం నిర్వహించ తలపెట్టిన ధర్నాకు వెళ్ళనివ్వకుండా తెల్లవారుజామున ఇంటి వద్దే వారిని నిర్బంధించి స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ, నామ రవి కిరణ్ లు మాట్లాడుతూ.. న్యాయం కోసం మాట్లాడిన వారికి కాంగ్రెస్ పాలనలో నిర్బంధాలు తప్పడం లేదన్నారు. ఈ విషయాలను ప్రజలు గ్రహిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం ఇస్తారన్నారు.

యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు వెల్లువ

నవతెలంగాణ-కొండాపూర్



యూత్ కాంగ్రెస్ కొండాపూర్ మండలాధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో ఆయన్ను శుక్రవారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, ప్రవీణ్, రాజు, రమేష్, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట సీఐపై చర్యలు తీసుకోవాలి

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటనలో వెలుగు జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పట్ల దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సీఐ అనిల్ కుమార్‌పై, ఇతర పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూ జే(ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పీ రూపేష్‌కు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైజల్ సూచన మేరకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా పౌరసంబంధాల అధికారి పిలుపుమేరకే జిల్లా కేంద్రం నుంచి జోగిపేట నుంచి ఇతర ప్రాంతాల నుంచి మంత్రి పర్యటనను కవర్ చేసేందుకు మీడియా ప్రతినిధులు తరలి వెళ్లారన్నారు. అయితే ఫోటో జర్నలిస్టులు ఫోటోలు తీస్తున్న ప్పుడు జోగిపేట సీఐ అనిల్ కుమార్ అడ్డుకోవడమే కాకుం డా దుర్భాషలాడారని ఇదంతా వీడియోలో స్పష్టంగా కనిపి స్తున్నదన్నారు. వెలుగు ఫోటోగ్రాఫర్ కృష్ణ ఎంతగా నచ్చ చెప్పినప్పటికీ వినిపించుకోకుండా అక్కడ ఉన్న ఇతర పోలీస్ సిబ్బందిని కూడా రెచ్చగొట్టడం బయటికి తీసుకెళ్లండి అంటూ హుకుం జారీ చేయడం జరిగిందన్నారు. మంత్రి పర్యటనకు బందోబస్తు కల్పించడంలో పోలీసులు ఏ విధం గా విధులు నిర్వహిస్తున్నారో, అదే ప్రోగ్రామ్‌ను కవర్ చేసేం దుకు జర్నలిస్టులు కూడా వచ్చారన్నారు. తాము మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్టుగా, మీడియా ప్రతినిధులు పని లేక వచ్చినట్టుగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు దారుణమన్నారు. జిల్లాలో పోలీసుల వైఖరి ఇలాగే ఉంటే, కచ్చితంగా ప్రతిఘటిస్తామని, అడుగడుగునా నిరసన తెలియజేస్తామని యాదగిరి హెచ్చరించారు. తమ సంఘానికి ఉద్యమాలు చేయడం, ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టడం కొత్త కాదన్నారు. తక్షణమే బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ జోగిపేట సీఐ వైఖరిని తీవ్రంగా ఖండిం చారు. అంతకుముందు ఇదే సమావేశంలో మరికొందరు జర్నలిస్టుల పట్ల కూడా డీఎస్పీ, సిఐలు దురుసుగా ప్రవర్తిం చారని ఆరోపిం చారు. పోలీసుల వైఖరి మారకపోతే, తమ సం ఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వెలుగు స్టాఫ్ రిపోర్టర్ అజిత్ మాట్లాడుతూ పోలీసుల వైఖరిని ఎండ గట్టారు. డిపిఆర్ఓ ఆహ్వానిస్తేనే సమావేశానికి వెళ్ళామని పోలీసులు బయటకు నెట్టి వేసిన తీరు దారుణంగా, అవమా నకరంగా ఉన్నద"న్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడి యా జిల్లా ఉపా ధ్యక్షుడు మహమ్మద్ సిద్ధిక్, ఫోటో జర్న లిస్టుల సంఘం అధ్యకుడు ఆరిఫ్, రాష్ట్ర నాయకుడు అన్వర్, టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు మసూద్‌ఖాన్, రవి, ఈనాడు శీను,పాండు, డేవిడ్ దండు ప్రభు, సత్య నారాయ ణ,యాదగిరి, సతీష్ మురళి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఏసీబీకి చిక్కిన పంచాయతీ సెక్రెటరీ

నవతెలంగాణ-కల్హేర్

'నో డ్యూ' సర్టిఫికేట్ కోసం లంచం తీసుకుంటున్న పంచాయతీ సెక్రటరీని ఏసీబీ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని మహాదేవునిపల్లి గ్రామంలో చేపల దుకాణం ఏర్పాటుకు బ్యాంకు నుంచి రుణం తీసుకోవడానికి ఓ వ్యక్తికి నో డ్యూ సర్టిఫికేట్ అవసర మైంది. కాగా ఈ సర్టిఫికేట్ కోసం గ్రామ కార్యదర్శి సి.ఉమేష్ రూ.15వేల లంచం తీసుకుంటుండగా అరెస్టు చేసినట్టు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. అధికారులు ఎవరైనా అధికారులు లంచాలు అడిడితే 1064కు లేదా తమ దృష్టికి తేవాలని సూచించారు.

పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్, విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కళాశాలలు, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు), సాంఘీక సంక్షేమశాఖ, ,గిరిజన సంక్షేమశాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వసతి గృహాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, టీడబ్ల్యూఈఐడీ ఇంజనీరింగ్ అధికారులు, వసతి గృహ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ విద్యాసంస్థలో తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికలను అందజేయాలన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన పనుల వివరాలను సమర్పించాలని వసతిగృహ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, టీడబ్ల్యూఈఐడీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తి కాలేని పనులను గుర్తించి, వాటి ప్రాధాన్యతను బట్టి నివేదికలు తయారు చేయాలని సూచించారు. పాఠశాలల్లో జరిగిన మరమ్మతులు నివేదికలు అందించాలన్నారు. కొన్ని పాఠశాలల్లో రిపేర్లు ఇంకా మిగిలి ఉన్నాయని గుర్తించి, వాటిని సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో నీటి సరఫరా, మరుగుదొడ్లు, భవనాలు, విద్యుత్ సరఫరా వంటి అంశాలను పరిశీలించి వాటి మెరుగుపరిచే చర్యలు చేపట్టాలన్నారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం ఆదేశించారు. భోజనం నాణ్యతను పరిశీలించడానికి అధికారుల తరచూ సందర్శనలు చేయాలని సూచించారు. వసతిగృహాల్లో శుభ్రత పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ప్రతిరోజు శుభ్రతను పరిశీలించాల్సిన బాధ్యత ఎంపీడీవోలకి, గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు ఉందని ఆమె స్పష్టం చేశారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్త,, అపరిశుభ్రతను తొలగించాల్సిన బాధ్యత ఎంపీడీఓలు,పంచాయతీ సెక్రెటర్లదేనని కలెక్టర్ స్పష్టం చేశారు . ఈ పనిని పంచాయతీరాజ్ అధికారులు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా శానిటేషన్ అంశంపై సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,ట్రైనీ కలెక్టర్ మనోజ్ , ఈఈపి ఆర్ జగదీష్, డీఈఓ వెంకటేశ్వర్లు , వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ జగదీశ్, ఆర్‌సిలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెన్నేశ్వరి కుటుంబానికి రూ.21 లక్షల బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి



ఇటీవల మరణించిన పోలీసు మహిళా కానిస్టేబుల్ చెన్నేశ్వరి కుటుంబానికి రూ.21 లక్షల బీమా చెక్కును ఎస్‌బీఐ లైఫ్ సంగారెడ్డి డివిజినల్ మేనేజర్ ఎ.పవన్ కుమార్ శుక్రవారం అందజేశారు. మెదక్ జిల్లా నిజాంపేట పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చెన్నేశ్వరి ఇటీవలే డెలివరీ సమయం లో కవల పిల్లలకు జన్మనిచ్చి మరణించింది. ఆమె స్వగ్రామం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం హంగిర్గ(కె). ఆమె నిజాంపేట్‌లో పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఎస్‌బీఐ లైఫ్‌లో స్మార్ట్ స్వధాన్ పాలసీని సంవత్సరానికి రూ.32,000 రిటర్న్ ఆఫ్ టర్మ్ పాలసీ తీసుకు న్నారు. ఈ క్రమంలో ఇటీవలే ప్రసవ సమయంలో మరణించడంతో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.21లక్షల బీమాను ఆమె భర్త చికోడ్ ఆకాష్‌కు చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎస్‌బీఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ ఏ పవన్ కుమార్‌తో పాటు నారాయణఖేడ్ బ్రాంచి మేనేజర్ పీవీ సాయి కిషోర్, డెవలప్మెంట్ మేనేజర్లు దత్తరెడ్డి, గోపాల్,జి పండరి, లైఫ్ మిత్ర నిరంజన్ పాల్గొన్నారు.

సంగారెడ్డిలో యోగా కార్యక్రమం



నవతెలంగాణ-సంగారెడ్డి

స్థానిక తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జిల్లా యువజన వ్యవహారాలు క్రీడల శాఖ సహకారంతో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్న ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా యువజన క్రీడల అధికారి కాసిం బెగ్ హాజరై మాట్లాడుతూ.. యోగా మానవ జీవన వేదమని, ప్రతిరోజు యోగ, ప్రాణాయామం చేయడం వల్ల శారీరిక ఆరోగ్యముతో పాటు మానసిక వికాసము కూడా కలుగుతుందన్నారు. అధ్యాపకులు, విద్యార్థులతో యోగా ప్రాణాయామాన్ని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశ్విని చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అనిత అబ్రహం, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణి, ఇతర సీనియర్ అత్యాపక బృందము, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

100 ఎకరాలలో అర్బన్ ఫారెస్ట్ పార్కు

ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మండలంలోని జుక్కల్ శివారులో 100 ఎకరాల్లో అర్బన్ ఫారెస్ట్ పార్క్ డెవలప్మెంట్ కోసం రూ.5 కోట్లతో నిధులు మంజూరు చేయించి ప్రభుత్వానికి నివేదికను పంపించినట్టు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్ పార్కులో కేనోపి వాక్, గ్రీన్ టన్నెల్, లాండ్ స్కిప్పింగ్, చిల్డ్రన్ గేమ్స్,పల్మ్ టాంక్స్, పగోడాస్, వాటర్ ప్లాంట్, వాష్ రూమ్స్, యోగా షడ్స్, జంతువుల రిజర్వాయర్, లేక్స్, వాచ్ టవర్ లాంటి వాటిని ఆధునీకరమైన పద్దతి లో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో జిల్లా ఫారెస్ట్ అధికారి ఎఫ్ఆర్ఓతో కలిసి పరిశీలించినట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పండరి రెడ్డి, గుండెరావు పటేల్, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

తాడ్దాన్‌పల్లి టోల్ ప్లాజా వద్ద ఘర్షణ

ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చౌటకూర్





టోల్‌గేట్ వద్ద సిబ్బందికి ఓ కారులో ప్రయాణిస్తున్న యువకుల టోల్ విషయంలో వాగ్వివాదం జరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో టోల్‌గేట్‌లో పనిచేసే ఓ వ్యక్తి కోపోద్రి క్తుడై యువకుడిపై ఇనుప రాడ్‌తో దాడి చేశాడు. దాంతో తీవ్ర గాయాలైన ఆ యువకుడిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని తాడ్దా న్‌పల్లి టోల్‌ప్లాజా శుక్రవారం జరిగింది. బాధితులు, స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేట పట్టణానికి చెంది న యువకులు ఓ శుభకార్యం కోసం సంగారెడ్డికి కారు లో బయల్దేరారు. ఈ క్రమంలో తాడ్దాన్‌పల్లి టోల్ ప్లాజా వద్దకు రాగానే.. అక్కడి సిబ్బంది టోల్ రుసుం చెల్లిం చాలని సూచించారు. అయితే కారు ఇటీవలే తీసుకున్నా మని.. ఇంకా రిజిస్ట్రేషన్ కూడా కాలేదని అలాంటిది టోల్ రుసుం ఎలా చెల్లిస్తామని చెప్పారు. అయినప్పటికీ టోల్ రుసుం చెల్లించాల్సిందేనని టోల్ ప్లాజా వారు పట్టుబట్టారు. ఈ క్రమంలో యువకులకు, వారికి వాగ్వివాదం జరిగి తీవ్ర ఘర్ష ణకు దారితీసింది. దాంతో టోల్ ప్లాజ్‌లో పని చేస్తున్న బీహా ర్‌కు చెందిన ఓ వ్యక్తి రాడ్ తీసుకొని వచ్చి జోగిపేటకు చెంది న యువకుడి తలపై కొట్టాడు. దాంతో అతనికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రకి తరలించారు. అక్కడే ఉన్న స్థానికులు వచ్చి టోల్ ప్లాజా సిబ్బంది పలుమార్లు వాహన దారులపై ఇలాగే దాడులు చేశారని టోల్ ప్లాజా ఆఫీసును ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న జోగిపేట సీఐ, పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్‌లు అక్కడకు చేరుకున్నారు. ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆరోగ్య పరిరక్షణపై గీతంలో అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ మరో అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు సమాయత్తమవుతోంది. 'ఫార్మాస్యూటికల్, హెల్త్ సైన్సెస్ లో సమీకృత పోకడలు' అనే అంశంపై ఫిబ్రవరి 12 నుంచి 14వ తేదీ వరకు, మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ ఆశిష్ ఆర్ ద్వివేది శుక్రవారం విడుదల వెల్లడించారు. విశ్వవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి గౌరవనీ యమైన విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఫార్మాస్యూటికల్, కెమికల్, బయోలాజికల్, హెల్త్ సైన్సెస్‌లలో సమగ్ర పరిశోధనా పోకడల తాజా పురోగ తుల పై చర్చించనున్నట్టు తెలియజేశారు. సదస్సులో ప్లీనరీ సెషన్‌లు, కీలక ప్రసం గాలు, విశిష్ట నిపుణులతో చర్చలు ఉంటాయన్నారు. ప్రముఖ అంతర్జాతీయ వక్తలు అమెరికా (కాలిఫోర్నియా)లోని చాప్‌మన్ విశ్వవిద్యాలయం ఫార్మసీ ప్రొఫెసర్ కీకా వన్ పరంగ్, శ్రీలంకలోని వయాంబ విశ్వవిద్యాలయం ఆచా ర్యుడు డాక్టర్ ఎస్. జీవతయాపరన్, సింగపూర్ లోని నాన్యాంగ్ సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గావో యోంగ్గయ్, మలేషియాలోని అంతర్జాతీయ వైద్య విశ్వవి ద్యాలయం ఆచార్యుడు డాక్టర్ త్యాగరాజన్ మాధేశ్వరన్, అమెరికాలోని సైటోమ్ఎక్స్ థెరప్యూటిక్స్‌కు చెందిన డాక్టర్ రాఘవ శ్రీరామనేని, క్రోయేషియాలోని రూడర్ బోస్కావిక్ ఇన్ స్టిట్యూట్, ఇన్ఫర్మేషన్ అండ్ కంప్యూటింగ్ సెంటర్ కు చెందిన డాక్టర్ జురికా నోవాక్, దక్షిణ కొరియా చుంగ్ ఆంగ్ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ గంగరాజు గెడ్డ తదితరులు పాల్గొంటారన్నారు. యువ శాస్త్రవేత్తలు తమ పరిశోనలను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందేందుకు, ఉత్తమ పోస్టర్, బెస్ట్ ఓరల్ ప్రెజెంటేషన్, గౌరవనీయమైన యంగ్ సైంటిస్ట్ అవార్డులతో సహా ప్రతిష్టాత్మక అవార్డుల కోసం పోటీపడేందుకు కూడా ఈ సమావేశం ఒక అద్భుత అవకాశమన్నారు. ఈ సదస్సులో పాల్గొనాలని ఆసక్తి వున్న వారు డిసెంబర్ 6వ తేదీ నుంచి తమ పేర్లు నమోదు చేసుకుని, జనవరి 1, 2025లోగా అమూర్త పత్రాలను సమర్పించవచ్చన్నారు. అవసరమైన వారికి రోజువారీ అద్దె ప్రాతిపదికన వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పేర్ల నమోదు, రుసుము, ఇతర వివరాల కోసం డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ ఆశిష్ ఆర్ ద్వివేదిలను సంప్రదించాలని, లేదా healthcarenext2025@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

గ్రామీణ స్థాయిపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-జహీరాబాద్

వివిధ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గ్రామీణ స్థాయిపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ అన్నారు. జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో హైదారాబాద్‌లోని కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు పి ఆర్ఎ భాగస్వామ్య గ్రామీణ అనుభవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామం చిత్రపటం వివిధ రంగులను ఉపయో గించి గ్రామంలో గల ప్రభుత్వ భవనాలు, మందిరాలు, మజీద్ చర్చ్, బ్యాంక్ పోస్ట్ ఆఫీస్, రైతు వేదిక, పాఠశాల పాలిటెక్నిక్, నేల రకాలు, అక్కడ సాగు చేసే పంటలు, వాటి శాతం, గ్రామ చరిత్ర ఏ సంవత్సరంలో ఎలాంటి వసతులు కల్పించారొ తెలుసుకొ న్నారు. గత నెల రోజుల నుంచి చాలా విషయాలు నేర్చుకు న్నామని మంచిగా సహకరిస్తున్నారన్నారు. ఈపీఆర్ఏ నిర్వహణ కొరకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ తోడ్పాటు అందించి తమకు ఎంతగానో నేర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మోనికా, సరిత, విద్యా, షణ్ముఖి, సుష్మిత, ఫ్లోర జయంతి, శ్రీలత, హాసిని, అనగ, అమూల్య, రైతులు నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి, శివరాజ్, శ్రీనివా సరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బాబు, పెంటారెడ్డి, అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు







నవతెలంగాణ-వట్‌పల్లి

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సీటు పంపిణీ చేశారు. అనంతరం క్రాంతి కిరణ్‌ను శాలువాతో సన్మానించి స్వీట్లు అందజశారు. జన్మదిన వేడుకల్లో పాల్గొని అభినందించిన మిత్రులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి, మాజీ ఎంపీపీ పత్రి కృష్ణవేణి భర్త నర్సింలు, మాజీ ఎంపీటీసీ శివాజీ రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ అశోక్ గౌడ్, పాల్వట్ల సుభాష్, చంద్రశేఖర్,ఏఎంసి మాజీ డైరెక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట లోని అందోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, మాజి ఎంపీపీ లు జోగు బాలయ్య రామ గౌడ్, నాయకులు చాపల వెంకటేశం, ప్రవీణ్ రెడ్డి, గొల్ల శ్రీనివాస్, నాగిరెడ్డి, ఖాజా పాషా, దిలీప్ జైన్, బిర్ల శంకర్, నాయికోటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మునిపల్లి నుంచి బీఆర్ఎస్ మండల నాయకులు మంతూరి శశికుమార్ ఆధ్వర్యంలో చంటి క్రాంతి కిరణ్ స్వగ్రామమైన వట్‌పల్లి మండలం పోతులబొగుడకు వెళ్లి.. జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఆనంద్, హైద్లాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ విజయ్, నాయకులు విఠల్ , పాండు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ లెప్రసీ డబ్బులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



పెండింగ్‌లో ఉన్న లేప్రసి, పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలని నారాయణఖేడ్ క్లస్టర్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం క్లస్టర్ అధికారి భాస్కర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సాయిలు హాజరై మాట్లాడుతూ.. గత రెండేండ్ల నుంచి పెండింగ్లో ఉన్న లేప్రసి, పల్స్ పోలియో డబ్బులు చెల్లించే వరకు సర్వేలు చేయబోమన్నారు. అలాగే ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలన్నారు. లెప్రసి, పల్స్‌పోలియో, టిబి బకాయి పారితోషికాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శులు యశోద ఉపాధ్యక్షురాలు ప్రశాంతి, గంగమని, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రమేష్, వివిధ మండలాల అధ్యక్షురాలు విట్టా బాయ్, ఎలీషా, కృష్ణవేణి, భారతి, రేష్మ రేణుక, లక్ష్మీ రుక్మిణి, సాయమ్మ, జ్యోతి, రాధాబాయి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శనివారం | 07 డిసెంబర్ 2024 | www.navatelangana.com

నూతన కార్యాలయాల కోసం స్థల పరిశీలన



నవతెలంగాణ-చౌటకూర్

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో చౌటకూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గల ప్రభుత్వ స్థలంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, ఆర్ఐ రాజు, సర్వేయర్ సునీత శుక్రవారం డిజిటల్ సర్వే నిర్వహించారు. అనంతరం ఆర్ఐ రాజు మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాల యం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల నూతన భవనాలకు కావాల్సిన స్థలాన్ని సర్వే చేసినట్టు చెప్పారు.ఈ సర్వేకు సంబంధించిన వివరాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు వర్కల రమేష్,మాజీ ఉపసర్పంచ్ మన్నె నాగయ్య, నాయకులు సారా గోవర్ధన్,క్రైసర్, బేగరి యాదయ్య, కిరణ్, నరేష్, కరుణాకర్, అశోక్, పురుషోత్తం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పింకీ కుమారికి ఎస్సైగా పదోన్నతి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఫింగర్ ప్రింట్ బ్యూరోలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పింకీ కుమారి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆమె.. సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 2020లో పింకీ కుమారి ఫింగర్ ప్రింట్ బ్యూరోలో ఏఎస్ఐగా నియామకమై, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖలో గత నాలుగేండ్లుగా విధులు నిర్వహించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ, సీఐడి, షికాగోయల్ ఐపియస్ రాష్ట్ర వ్యాప్తంగా 18- మంది ఫింగర్ ప్రింట్ ఏఎస్ఐలకు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు వెలువరించారన్నారు. పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుందని, సర్వీసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మరిన్ని పదోన్నతులు పొందాలని ఆశిస్తున్నానని, పదోన్నతి పొందిన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-మనూర్

మండలంలోని దుదగొండ గ్రామానికి చెందిన బసప్ప మనుమడు, మనుమరాలు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ వేడుకలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. పి. సంజీవ్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు మాజీ సర్పంచులు బ్రహ్మానంద రెడ్డి, రాజు, గుండెరావు పాటిల్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, చెందర్ తదితరులున్నారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వట్‌పల్లి

ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించతలపెట్టిన టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ఆరో మహాసభలను విజయవంతం చేయాలని వట్‌పల్లి మండలాధ్యక్షులు శివరాజు, మండల శాఖ జనరల్ సెక్రెటరీ ప్రభు పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో ఈ మహాసభలు జరుగుతాయన్నారు. జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

షష్టిపూర్తి వేడుకలో పాల్గొన్న టీజీఐడీసీ మాజీ చైర్మెన్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో శుక్రవారం అల్లాడి వరలక్ష్మి, సుభాష్ గుప్తా దంప తుల షష్టిపూర్తి తులభారం మహెూత్స వం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో టీజీఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోశంకర్,జగదీష్ గుప్తా, బీజీ సందీప్,బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న పులిమామిడి రాజు



నవతెలంగాణ-సదాశివపేట

జహీరాబాద్ పట్టణంలోని ఉత్తమ్ గార్డెన్స్‌లో తంగడపల్లి కళావతి, మనోహర్‌గౌడ్ దంపతుల కుమారుడు కార్తీక్ గౌడ్ వివాహ వేడుక శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు గారెల తుల్జరామ్, రాజు, శ్రీనివాస్ గౌడ్, తాలెల్మ రాము, సోమ శంకర్ తది తరులు పాల్గొన్నారు.



మహాపడి పూజలో..

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంఠపురం ఆలయ ప్రాంగణంలో బోయిని చంద్రశేఖర్ గురు స్వామి (కౌన్సిలర్) శుక్రవారం ఏర్పాటు చేసిన 18వ మహాపడిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు. అనంతరం బోయిని చంద్రశేఖర్ గురుస్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో కొత్లాపూర్ శ్రీనివాస్, తిర్మల్, జనార్ధన్, రాకేష్, పవన్, రామ కృష్ణ, తాలెల్మ రాము, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ చిన్నారులకు ప్లేట్లు, గ్లాసుల వితరణ



నవతెలంగాణ-గుమ్మడిదల

ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కానుకుంట పంచాయతీ పరిధిలో గల అంగన్వాడి కేంద్రాల్లో ఆరునెలలు నిండిన చిన్నారులకు, అన్నప్రాసన చిన్నారులకు క్యాతం బాల్‌రెడ్డి తన మనవడి జన్మదినోత్సం సందర్భంగా ప్లేట్లు, గ్లాసులు వితరణ చేశారు. ఈ సందర్భంగా క్యాతం బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తలపించే విధంగా చిన్నారులను టీచర్లు తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి పంచాయతీ కార్యదర్శి పద్మ, భార్గవ్ చారి, ప్రవీణ్, గోపి, అంగన్వాడి టీచర్స్ భూలక్ష్మి, దేవి, అమృత తదితరులు పాల్గొన్నారు

తాయిలాలు అంటూ తప్పుడు ఆరోపణలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కార్యాలయంలో ఎవరి నుంచి తాయిలాలు తీసుకో వడం లేదని.. తనపై కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నా రని తహసీల్దార్ గంగా భవాని తెలిపారు. తాను స్పెషల్ ఆఫీస ర్‌గా పనిచేస్తున్న అన్నారం పంచాయతీ పరిధిలో ఎలాంటి వెంచర్లకు అనుమతు లు ఇవ్వలేదన్నారు. కావాలనే తన మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఏమైనా వెంచర్లకు అనుమతులు ఇచ్చినట్లయితే పంచాయతీ కార్యదర్శి పూర్తి బాధ్యత వహిస్తుందన్నారు.

గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి హుండీ లెక్కింపు

హుండీ ఆదాయం రూ.28,42,481, అన్నదాన హుండీ ఆదాయం రూ.1,61,939



నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలో గల గణేష్ గడ్డల స్వయంభూగా వెలిసిన శ్రీ సిద్ధి గణపతి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపును చేపట్టారు. 100 రోజులకు సంబంధించి హుండీ ఆదాయం రూ.28,42,481, అలాగే అన్నదానం హుండీ ఆదాయం రూ.161,939 వచ్చిందని అలయ ఈఓ ఎన్.లావణ్య తెలిపారు. హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు సమక్షంలో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హుండీలో వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర్, అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, అయ్యప్ప పంతులు, జగదీశ్ స్వామి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-జహీరాబాద్

గ్రామీణ యువతీ యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేం దుకు ప్రభుత్వం సీఎం కప్-2024 నిర్వహిస్తున్నదని ఎంపీడీఓ వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10, 11, 12 తేదీల్లో మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తారన్నారు. అండర్ 14, అండర్ 18, ఆపై మూడు క్యాటగిరీల్లో మహిళలు, పురుషులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, ఫుట్బాల్, అథ్లెటిక్స్, యోగ పోటీలు ఉంటాయన్నారు. కాగా మండల స్థాయిలో రంజోల్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో పోటీలు నిర్వహిస్తారన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకా రులు గ్రామస్థాయిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలన్నారు. సీఎం కప్ క్రీడల్లో ఆడాలనుకునే వారు మొబైల్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా ఆకాష్‌రావు



నవతెలంగాణ-మనూర్

యువజన కాంగ్రెస్ మనూర్ మండలాధ్యక్షుడిగా ఆకాష్‌రావు పాటిల్ ఎన్నికయ్యారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. తనకు ఓటు వేసి గెలుపునకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో పార్టీ పటిష్టకు కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

అంబేద్కరుడికి ఘన నివాళ్లు..

ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాలను సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టారు. ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మాలమహానాడు అధ్యక్షులు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్సేన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ మచ్చేందర్ సలహాతోవిద్యార్థులకు ఫౌండేషన్ తరపున నోట్‌బుక్స్ అందజేశారు.

సంగారెడ్డి : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఏ.మాణిక్ మాట్లాడుతూ.. దేశంలో సమానత్వ సాధనకు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రస్తుత దేశ పాల కులు అన్ని స్థాయిలో విభజించు పాలించు సూత్రాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ రచించిన రాజ్యాంగన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారని మనువాదుల కుట్రలను తిప్పి కొట్టాలని రాజ్యాంగ రక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ జిల్లా కమిటీ సభ్యులు బి.దత్తు, నాయకులు ఎం.కృష్ణ ఎం. బాల రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి అస్తబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అస్తబల్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జగన్మోహన్, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, రాజు, ఉదయ్, శాంత కుమార్, రామ చందర్, బాలకృష్ణ సాయి, వేణుగోపాల్, చింటూ, ప్రేమ్ కుమార్, బాల్రాజ్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి, కింది బజార్, అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో, అంబేద్కర్ భవనంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. దళిత సంఘాల నాయ కులు పెద్దలు బీ.నాగయ్య, పి.రామారావు,మొగులయ్య, కొండాపురం జగన్, పంబల్లా దుర్గాప్రసాద్,అశోక్ కుమార్,మన్నెసాగర్ నందకిషోర్, జోగ్యాల రాజు, హనుమంత్ రామ్ జోషి, రాజేంద్ర నాయక్, మల్లేశం, సురేష్, ఉదయ్, మధు,తదితరులు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లి శిల్ప వెంచర్, అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయ కులు, అంబేద్కర్ కాలనీ వాసులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరంఅధ్యక్షులు శ్రీధర్, మహేంద్ర ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహ కార్యదర్శి గడ్డం పాండురంగం, కార్యవర్గ సభ్యులు సాయి, అంబేద్కర్ కాలనీవాసులు శంకర్, విట్టల్, ఎలీషా, రాములు, సంగన్న, నరేష్, సాయిలు పాల్గొన్నారు.

జోగిపేట : దళిత సంఘాల ఆధ్వర్యంలో జోగిపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ దుర్గేష్, దళితసంఘాల నాయకులు అనిల్‌కుమార్, మహేష్, మొగులయ్య, పోచయ్య, రమేష్, నవీన్, మురళి, వీరేశం, యాదయ్య, రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ జోగిపేట పట్టణ నాయకులు మధు,నందు, గౌర్ అలీ, ఖలేద్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : బీహెచ్ఈఎల్ ఎస్సీ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దేవాఅర్జున్,ఉపాధ్యక్షుడు కొడాలి సురేష్, అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లర్పించారు.

గుమ్మడిదల : గుమ్మడిదల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తుడుం శ్రీనివాస్, మండలాధ్యక్షులు నీరుడి రమేష్, గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షులురవి, ఆర్గనైజర్ సెక్రెటరీ తుంకి సుధాకర్, లక్ష్మణ్, బిజెపి మం డలాధ్యక్షుడు పలుగు గోవర్ధన్ రెడ్డి,యాదగిరి, రాంరెడ్డి, కానుకుంట అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రమేష్, ఐలయ్య, మైనార్టీ సంఘం నాయకులు అయుబ్, నాగరాజు, తదితరులున్నారు.

చౌటకూర్ : మండల కేంద్రంలో నవభారత యువజన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అదేవిదంగా స్థానిక మండల కార్యాలయంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ కేవలం ఎస్సీ, ఎస్టీలకు కాకుండా దేశంలో నివసిస్తున్న ప్రతీ ఒక్కరికీ రిజర్వేషన్ ఫలాలు అందించి, స్వేచ్ఛగా బ్రతికే జీవితాన్ని ప్రసాదించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బేగరి.యాదయ్య, యువజన సంఘ నాయ కులు జి.కరుణాకర్,డి.అశోక్, చక్రపాణి, ప్రశాంత్, మహేష్, ప్రేమ్, భూమేష్,బిందుసాగర్,అనిల్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళ్లర్పించారు.

మునిపల్లి : మండలంలోని మేళాసంఘం, మగ్దూంపల్లి, లింగంపల్లి, కంకోల్, గార్లపల్లి, తాటిపల్లి గ్రామాల్లో స్థానిక అంబేద్కర్ యువజన సంఘంల ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమాల్లో మగ్దూంపల్లి స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు కిష్టయ్య, శివకుమార్ అనిల్‌కుమార్, రమేష్, మాణిక్ ప్రభు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : మనూర్, డప్పూరు తదితర గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. డప్పూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యువజన సంఘం సభ్యులు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, సర్దార్ సంఘం సభ్యులుప్రవీణ్, చిరంజీవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

కొండాపూర్ : మండలంలోని తొగుర్పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసమ్మ, సందగళ్ళసునీల్, ఎర్రోళ్ల రవి గ్రామ యువకులు పాల్గొని నివాళులు అర్పించారు.


సదాశివపేట : స్థానిక పభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళ్లర్పించారు. కాగా సంఘసంస్కర్త, సామాజికవేత్త, ఆర్థిక నిపుణుడు, ఆధునిక సమాజ నిర్మాణం కోసం భారత రాజ్యాంగ నిర్మించినఅంబేద్కర్ వర్ధంతిని మహాపరి నిర్వాన్ దివాస్‌గా జరుపుతుంటామని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్ మురళీకృష్ణ అన్నారు. వారి జీవితాన్ని విద్యార్థులు ఆదర్శవంతంగా తీసుకొని జీవితంలో పైకి రావాలన్నారు.

మండల పరిధిలోని పొట్టిపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మరియు కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు పెద్దగొల్ల శేఖర్, ఉపాధ్యక్షులు హరిజన్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విస్డం రైజింగ్ ఫౌండేషన్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఫౌండేషన్ సభ్యులు పి.శ్రీనివాస్, ఎల్లేష్ సుభాష్, అరుణ్ కుమార్, రాజు తదితరులు అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు.

వట్‌పల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ కృషి తోనే నేడు దళిత, పీడత వర్గాలు రాజకీయ, ఉద్యోగ, ఆర్థిక సామాజిక, సమానత్వ స్థాయిల్లో ఎదిగి వాటి ఫలితాలను అనుభవిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేగోడు మాజీ ఎంపీపీ పాత్ర విఠల్, అంబేద్కర్ సంఘాల నాయ కుడు దాసయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మధు, ప్రకాశం, రవి, వీరయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.
















మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి
- మహిళా సంఘాలకు కోటి రూపాయల చెక్కు అందజేత



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మహిళలను లక్షధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మహిళలకు, మహిళా స్వయం సహకర సంఘాలకు కోటి రూపాయల రుణాల చెక్కును శుక్రవారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలకు డ్వాక్రా రుణాలను ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు..అలాగే మహిళలు అన్ని రంగా ల్లోను ముందుకు సాగాలమన్నారు.. మున్సిపల్ కార్మికులకు కాస్మోటిక్స్ కిట్టును అందజేశారు. ఈ కార్యక మంలో ఆర్డీవో అశోక చక్రవర్తి మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ శంకర్ సెట్, వివేకానంద, హమండ్లు, సద్దాం, రాజేష్, నర్సింలు, రమకృష్ణ, కాన్సిలర్లు,పండరి రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ, మహిళా సంఘల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత 20ఏండ్లుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగితో సమాన పని చేస్తున్నా.. పనికి తగ్గ వేతనం రావడంలేదన్నారు. అలాగే వారికి హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత, సెలవుల వినియోగం తదితర సౌకర్యాలు లేవన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ సౌకర్యాలన్నింటినీ కల్పించాలన్నారు. నెల రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆఫీసుల ముందు ధర్నా, నిరాహార దీక్షలు చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాథోడ్,జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి , పటాన్చెరు మండల అధ్యక్షులు సుందర్రావు, రామచంద్రపురం అధ్యక్షులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాలతో ప్రశ్నించే గొంతులను ఆపలేరు



నవతెలంగాణ-గుమ్మడిదల

నిర్బంధాలతో ప్రశ్నించే గొంతులను ఆపలేరని పలువురు బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ.. హైదరాబాద్ ట్యాంకుబండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం దగ్గర బీఆర్ఎస్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక మాన్ని చేపట్టారు. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడాన్ని పలువురు నాయకులు ఖండించారు.

గుమ్మడిదల మండల పరిధిలోని నాయకులందరినీ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలి ంచారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను ఎక్కడికక్కడ అణిచి వేస్తున్న రేవంత్ ప్రభు త్వానికి నూకలు చెల్లాయని దుయ్యబట్టారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, టి రాజు, సంఘం శేఖర్ గౌడ్, దేశబోయిన లక్ష్మణ్, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సూర్య నారాయణ, చిమ్ముల దేవేందర్ రెడ్డి, నల్తూరి యాదగిరి, జిన్న పెంటయ్య తదితరులున్నారు.

సదాశివపేట : బీఆర్ఎస్ సదాశివపేట మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులును పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అవినీతి, అక్రమ, దుర్మార్గపు పాలన నడుస్తోందని ఆరోపిం చారు. ప్రభుత్వ అసమర్థతను ప్రజలకు జరుగుతున్న అన్యా యాన్ని ప్రశ్నిస్తున్నందుకు బీఆర్ఎస్ నాయకుల గొంతు నొక్కాలని చూస్తోందన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని.. ప్రజల పక్షాన పోరాడుతామన్నారు.

కొండాపూర్ : బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు చేయడాన్ని పార్టీ మండలాధ్యక్షుడు విట్టల్ ఖండించారు. పోలీస్ స్టేషన్ నుంచే ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభిస్తున్నదన్నారు. శాంతి భద్రతల పేరుతో అరెస్టులు చేయడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమన్నారు. ఆయనతోపాటు మాజీ సర్పంచుల పూర్వ అధ్యక్షుడు రుక్మొద్దీన్, మాజీ సర్పంచ్ సత్యనందం, నాగయ్య, తొగర్పల్లి తెరాస గ్రామఅధ్యక్షుడురవి, మాజీ సర్పంచ్ అరవింద్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, బోడప్రభు, బుచ్చయ్య, నరసింహులు, నమ్యనాయక్ తదితరులు ఉన్నారు.

మనూర్ : బీఆర్ఎస్ మండల నాయకులను ఎస్సై శంక రయ్య ఆధ్వర్యంలో అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో పార్టీ మండలాధ్యక్షులు విట్టల్ రావ్ పాటిల్, నాయకులు సుధాకర్, మల్లేశం, సంగన్న తదితరులు ఉన్నారు.






వెలమకన్నా పాఠశాలలో సీపీఎస్ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-కౌడిపల్లి



మండలంలోని వెలమ కన్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ సీపీఎస్ ఆధ్వర్యంలో కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సీపీఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొత్త ఫించన్ విధానాన్ని రద్దుపరిచి పాత ఫించన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట గుదిబండగా మారిన ఈ విధానం వలన ఉద్యోగులకు భావిజీవితంలో ఆర్థిక భద్రత లేదన్నారు. సీపీఎస్‌లో పెట్టిన ఉద్యోగుల సొమ్ము షేర్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తుందని ఆరోపించారు. పదవి విరమణ పొందిన ఏ ఉద్యోగికి ఆర్థిక సాంత్వన చేకూరడం లేదని ఈ మధ్య పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఆసరా ఫించన్ కంటే అధ్వానంగా వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్, లింగమయ్య, జానీ, సింహాచలం, మౌనిక, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళులు

నవతెలంగాణ-మెదక్



భరత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజు ఆధ్వర్యంలో పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరతరత్న అంటరానితన నిర్మించిన మహా నేత అని కొనియాడారు. అంబేద్కర్ 68 వర్ధంతిని పురస్కరించుకుని ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతామన్నారు. అగ్ర కులాలవారు దళితులను కులం పేరుతో హింసలకు గురి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార దాహం కోసం కులాలకు వేరువేరుగా కమ్యూనిటీ హాల్ రెసిడెన్షియల్ నిర్మించడం ఆవేదన వ్యక్తం చేశారు. కులాలను పెంచి పోషిస్తుంది ప్రభుత్వమేనని విమర్శించారు. కుల వివక్ష చెబుతూనే మరొక పక్కన కులాలకు వేరువేరుగా పాఠశాలలు నిర్మించడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, కృష్ణ, సిద్ధరాములు, వెంకటి, ప్రభాకర్, సురేష్ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హృషికేష్

నవతెలంగాణ-నిజాంపేట



మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన జి.హృషికేశ్ యాదవ్, ఎన్నికైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న అందరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. పార్టీ అధిష్టానానికి కట్టుబడి నా విధులను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

నవతెలంగాణ-నిజాంపేట



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా లొడియా రామచందర్ ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును కలిసి ఆశీస్సులు తీసుకోన్నారు. మైనంపల్లి హనుమంతరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఆన్లైన్ విధానంతో పార్టీ నాయకులను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరుష రామా గౌడ్, రమావత్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణ కేంద్రం మక్క రాజుపేట రోడ్డులో ఉన్న సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో శుక్రవారం గంప సంజీవ్ కుమార్ తమ్ముడు గంగాధర్, భావన వివాహ వేడుకలకు మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తోడుపునూరి నాగేష్, అయిత రఘురాములు, గణేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 8న మెదక్ చర్చిలో జాతర

నవతెలంగాణ-మెదక్

ఈనెల 8న మెదక్ చర్చి ఆవరణంలో జాతర నిర్వహిస్తున్నట్లు మెదక్ సెంట్రల్ ఫాస్ట్ రేట్ గురువులు అబ్రహం ప్రభాకర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మెదక్ సెంట్రల్ పాస్టర్ పరిధిలోని క్రైస్తవ భక్తులు భారీ ఎత్తున తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డయాసిస్ ఇన్చార్జి బిషప్ రూబెన్ మార్క్, ప్రిస్కిల్ల రూబెన్ మార్క్, క్రైస్తవ సంఘ నాయకులు జయానందు విల్సన్ విమల్ సుకుమార్, డయాసిస్ కల్చరల్ సెక్రటరీ శాంతయ్య తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. దయచేసి పరిధిలోని ఆరాధనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అయ్యప్ప స్వాముల సన్నిధానం కోసం భూమి పూజ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో అయ్యప్ప స్వాముల సన్నిధానం కొరకై గ్రామంలోని దేవాలయ భూమిలో సన్నిధానం ఏర్పాటుపై శుక్రవారం భూమి పూజ చేశారు. గురు స్వాముల ఆధ్వర్యంలో భీమయ్య స్వామి, తీగల ఎర్ర గౌడ్, నాతి లక్ష్మి గౌడ్, కొండయ్య వెంకటస్వామిగౌడ్, తీగల శ్రీనివాస్ గౌడ్, బుర్ర సంతోష్ గౌడ్, పెద్ద 32 అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో ఈ సన్నిధానం నిర్మించుకోవడానికి నిర్ణయించడం అయినదని అన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ గ్రామంలో అయ్యప్ప మాలలు వేసిన వారు ఆంజనేయ స్వామి మాలలు వేసిన వారు, ఉండడానికి సరైన సన్నిధానం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని అందుకే గ్రామంలోని దేవాలయ స్థలంలో ఈ సన్నిధానం ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ అండ

- బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సీత మహేష్

నవతెలంగాణ-మనోహరాబాద్



కార్పోరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్సను చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ ఒక అండలాంటిదని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సీత మహేష్ యాదవ్ పేర్కొన్నా రు. గజ్వేల్‌కు చెందిన మహేందర్‌రెడ్డికి మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన అల్లుడైన నవీన్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడే వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుని ఆర్థికంగా లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

దళితుల జీవితాల్లో వెలుగు నింపిన వ్యక్తి అంబేద్కర్

నవతెలంగాణ-మెదక్

గోల్డ్ రాదు మన జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి అంబేద్కర్ అని మెదక్ పట్టణ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వర్ధంతిని పరిష్కరించుకొని ఆయన కౌన్సిలర్లు, కో కన్వీనర్ కృష్ణ గౌడ్, నాయకులు కలసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష పై అలుపెరుగని పెరిగిన పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. మన ఆశలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. గడ్డమీద కృష్ణగౌడ్‌లు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వంజరి జయరాజ్, ఆర్కే.శ్రీనివాస్ భీమరి కిషోర్, మాజీ కౌన్సిలర్లు సోహెల్, పట్టణ కోకన్వీనర్.జుబేర్ అహ్మద్, నాయకులు మహమ్మద్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణ కేంద్రం మక్క రాజుపేటరోడ్‌లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా శుక్రవారం వివిధ సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహనీయుడు గొప్పతనం గురించి గొప్పగా వివరించారు. భారత రాజ్యాంగన్ని రచించిన గొప్ప మేధావి అని ఎర్ర యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాల్, పుర్ర ఆగం, సాయిబాబా, స్టాలిన్ నర్సింలు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని బూరుగుపల్లి, హవేలీ ఘనపూర్ గ్రామాలలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీ పాల్, మేకల సాయిలు, నోముల శ్రీకాంత్, దుంబాల శంకర్, వినోద్, కిరణ్, ఇసాక్ కిషన్, శేఖర్, కృష్ణ ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

- డిసెంబర్ 7న మండల కేంద్రాలలో ప్రదర్శనలు

నవతెలంగాణ-కౌడిపల్లి



ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతు రాష్ట్ర పిలుపులో భాగంగా డిసెంబర్ 7న జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ప్రదర్శనలు నిరసనలు జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ పిలునిచ్చారు. కౌడిపల్లి మండలకేంద్రంల్లోని ఆటో అడ్డాల దగ్గర ఆటో బందు విషయాలు తెలియజేస్తూ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాక ఆటో కార్మికుల జీవన ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన వారిని ఆదుకుంటామని స్వయానా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఏమి న్యాయం చేయలేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా ఏమి చేయడం లేదన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లిన ఏమాత్రం స్పందించడం లేదన్నారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12వేలు చెల్లిస్తామన్నా మాట గాలికొదిలేసి అన్యాయం చేస్తున్నారన్నారు. యక్సిడెంట్ భీమా రూ.10 లక్షలకు పెంచి సాధారణ మరణలాకు వర్తింప జేయాలన్నారు. 50 ఏండ్లు నిండిన డ్రైవర్లకు వృద్యాప్త పిన్షన్ ఇవ్వాలని, డిమండ్ చేశారు. మండలలోని ఆటో కార్మికులు పాల్గొని మన డిమండ్లు ప్రభుత్వానికి తెలిసేలా ఆటో కార్మికులు అందరూ హెచ్చరించేలా అందరూ తప్పకుండా తేదీ 7న పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భూమయ్య, పాషా, తదితరులు పాల్గొన్నారు.

మానవమనుగడకు అడవులు ముఖ్యం

- 33 శాతం గ్రీనరీకి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి
- చెట్లను నరకడం కాల్చడంతో పర్యావరణానికి విఘాతం
- చెట్లు లేకపోతే రాబోయే రోజుల్లో ఆక్సిజన్‌ను కొనాల్సిన పరిస్థితి వస్తది
- వనమహోత్సవంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి
- తూప్రాన్ ఫారెస్టు రేంజర్ అంబర్‌సింగ్

నవతెలంగాణ-మనోహరాబాద్



మానవ మనుగడకు అడవులు చాలా ముఖ్యమని చెట్లను నరకడం అది మానవమనుగడకే గొడ్డలి పెట్టులాంటిదని ప్రతి ఒక్కరు చెట్లను సంరక్షించాలని తూప్రాన్ ఫారెస్టు రెంజర్ అంబర్‌సింగ్ సూచించారు. మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ ఫారెస్టులో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ పార్క్‌లో తూప్రాన్‌లోని గీతా స్కూల్ విద్యార్థులకు వనదర్శిణి అటవీ సంరక్షణ వనమహోత్సవ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెట్లను పెంచడం వాటి వల్లకలిగే లాబాలగురించి వారికి వివరించారు. ఇప్పటి వరకు తూప్రాన్ రెంజ్ పరిధిలో వనమహోత్సవం కార్యక్రమంలో లక్షల మొక్కల వరకు పెంచడం జరిగిందన్నారు. వనమహోత్సవంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మానవ మనుగడకు చెట్లు చాలా ముఖ్యమన్నారు. ఒక మనిషి రోజులో 21 వంద ఆక్సిజన్‌ను పీల్చుకుంటారని తెలిపారు. అలాగే సంవత్సరం మొత్తంలో 7లక్షల 66 ఆక్సిజన్‌ను మనం అడవుల ద్వార పొందుతున్నామన్నారు. అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరు భాద్యగా భావించాలని సూచించారు. ప్రతి ఒక్కరు వనమహోత్సవంలో బాగంగా ప్రతి విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. చెట్లను నరికేయడంతో పాటు మొక్కలను పెంచకపోతే రాబోయే రోజుల్లో ఆక్సిజన్‌ను కూడా కొనుక్కోవాల్సిన పరిస్థితి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాలని ఆయన తెలిపారు. 33 శాతం గ్రీనరి ఉంటే ప్రతి కాలాలన్ని కూడా సమతుల్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రెంజర్ చంద్రశేఖర్‌రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ కలీమొద్దిన్, బీట్ ఆఫీసర్ చింరంజీవి, గీతా స్కూల్ ఉపాధ్యాయులు రాజేశ్వర్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల సంబరాలు

- పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



కాంగ్రెస్ ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాల సంబరాలు మండల కేంద్రంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డితో కలిసి సంబరాలు నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో ముందుగా రాజ్యాంగ నిర్మాత ఆర్థికవేత్త న్యాయ కోవిదుడు రాజనీతిజ్ఞుడు అంటరానితనం వివక్షతపై పోరాటం చేసిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి బస్టాండ్ చౌరస్తా ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి పలువురికి వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలాజీ మినీ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండల పరిధి ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన పోచయ్య రూ.34,500 వేలు, మానెపల్లి గ్రామానికి చెందిన బాలయ్య రూ.60 వేలు, దామరంచ గ్రామానికి చెందిన చాకలి మమత రూ.60 వేలు, ఆరెగూడెం గ్రామానికి చెందిన కుస్తీ మల్లేష్ రూ.42,500 వేలు, వేన్నవరం హనుమంత్ రెడ్డి రూ.60 వేలు, చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడారు. పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఏడాది కాలంలోనే అత్యధికంగా రూ.480 కోట్ల నిధులు మంజూరు చేసి ఎటువంటి అవినీతి లేకుండా లబ్ధిదారులకు అందజేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. మండల పరిధి చర్లపల్లి తండాలో శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగదాంబ మాత సంతు సేవాలాల్ దయవలన అందరు సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నానన్నారు. తండావాసులు శాలలతో సన్మానించారు. మండల పరిధి కుక్కునూరు గ్రామంలో సద్గురు కాజా మొహమ్మద్ షరీఫ్ సాబిర్ చిస్తి పాజిలి నా యాజీ మీర్జాయి కలందరి సిద్దిపేట గురువు ఆధ్వర్యంలో 25వ, ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. సద్గురు ఆశీర్వాదం పొందారు. వీరిని ఉద్దేశించి సద్గురు ప్రవచనాలు చేశారు. అందరూ ఒకరిపై ఒకరి ప్రేమానురాగాలతో ఉండాలని సూచించారు. భగవంతుని ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సజావుగా కొనసాగేందుకు ఒకరిపై ఒకరి ప్రేమతో ముందు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాసాయిపేట మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి శేఖర్ గౌడ్ నరసింహారెడ్డి గోపి నాయక్ ముక్తా బాయ్ ఉమ్మడి మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మెన్ బొంది రవీందర్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దేశంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి పాలకులు పరిపాలనను కొనసాగిస్తున్నారని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. నేటి సమాజం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించుటకు నడుం బిగించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దళిత, బడుగు, బలహీన, పేద వర్గాల అభ్యున్నతికి, వారికి అవసరమైన హక్కులను కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్, ఎస్ఐ శివానందం, కౌన్సిలర్లు మామిడి వెంకటేశం, బైరం సత్య లింగం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్గల నర్సింగ్ రావు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

మండలంలోని యావాపూర్ గ్రామంలో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన చేయాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని కోరారు. భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యావాపూర్ గ్రామ అంబేద్కర్, ఎమ్మార్పీఎస్ సంఘం నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి పడాల పల్లిలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కానుకుంట బాబు ఆధ్వర్యంలో శుక్రవారం వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వెంకట గౌడ్ హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతల నిచ్చెన మెట్ల వ్యవస్థను మార్చడానికి బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాంతం పోరాటం చేశారని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లు కల్పించి విద్యా ఉద్యోగ రంగాలలో సమాన హక్కులు భారత రాజ్యాంగం ద్వారానే సామాజిక వర్గాలు వారి హక్కులను సాధించుకోగలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులుగా పనిచేసిన కానుకుంట సుదర్శన్, ముఖదం సుధాకర్, నంది సురేష్, ముఖద్దం నరసింగరావు, మాజీ ఉపాధ్యక్షులు కానుకుంట సురేష్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మాసాయిపేట శ్రీనివాస్, పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- వివిధ సంఘాల నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివిధ సంఘాల నాయకులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నరసమ్మ బీఎస్పీ రాష్ట్ర నాయకులు కూతాడి నరసింహులు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నాగరాజు, నరేష్, ఆనంద్, జనార్దన్ గౌడ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా నూతన అధ్యక్షుడుగా పరశురామ్ గౌడ్ ఎన్నిక కావడంతో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో నూతన యువజన జిల్లా అధ్యక్షుడు పరశురాం గౌడ్ ఆయా నూతన మండల అధ్యక్షులను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని జిల్లాలో యువజన కాంగ్రెస్ నాయకులు పటిష్టంగా పార్టీ కోసం పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీగా రమేష్ చారి, అసెంబ్లీ నియోజకవర్గ ప్రెసిడెంట్‌గా భరత్ గౌడ్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్‌గా ఆదిల్ పాషా, హవేలీ ఘనాపూర్ మండల ప్రెసిడెంట్‌గా సయ్యద్ రిజ్వాన్, శంకరంపేట మండల్ యూత్ ప్రెసిడెంట్‌గా భరత్ రామ్ యాదవ్, రామాయంపేట్ మండల యూత్ ప్రెసిడెంట్‌గా నాగరాజు, మెదక్ మండల్ యూత్ ప్రెసిడెంట్‌గా కొమ్ము పవన్, నిజాంపేట్ మండల్ యూత్ ప్రెసిడెంట్‌గా లోద్య రామచం దర్, పాపన్నపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా కుమ్మరి విట్టల్ మండలాల అధ్యక్షులు అందరూ కలిసి మైనంపల్లి హనుమంత రావు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బుజ్జ పవన్, ఆయా మండలాల నాయకులు వెంకటేశం, సంగాయిపేట శ్రీకాంత్, విక్కీ, నందు, మణిందర్, శ్రీధర్, భాను, కిరణ్ చారి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా దాబాలకు, బెల్టు దుకాణాలకు మద్దతు

- గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు విజయకుమార్ గౌడ్



నవతెలంగాణ-కౌడిపల్లి



జిల్లాలో ఎక్సైజ్ అధికారులు విచ్చలవిడిగా దాబాలకు, బెల్ట్ షాపులకు మద్దతు ఇస్తూ గౌడ కులస్తుల వృత్తిని నిర్వీర్యం చేస్తున్నారని గౌడ జనాకుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు విజయకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడజన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గౌడ కులస్తుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు వచ్చినా గౌడ కులస్తులను చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారా బీసీ కులాలలో 40 లక్షల మంది ఉన్న గౌడ కులస్తులకు సంక్షేమ పథకాలు ఇవ్వడంలో ఏ ప్రభుత్వమైనా విఫలమవుతుందన్నారు. గత 30 ఏండ్ల క్రితం నుంచి జీవో ద్వారా ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వం ఇవ్వాలని ఉన్న ఏ ప్రభుత్వం ఇవ్వడం లేదని గుర్తు చేశారు. ప్రభుత్వం ఐదు రకాల భూమి ఇస్తే ఈత వనం ద్వారా స్వేచ్ఛమైన ఏమైనా కల్లును అందిస్తామని తెలిపారు. ప్రభుత్వాలు ఈత చెట్లు పెంచేందుకు గట్లపైన రోడ్డుకు ఇరువై పులా అనుమతి ఇవ్వడంతో చెట్లు రోడ్లు వెడల్పు చేసేట ప్పుడు చట్టం తీసేస్తున్నారన్నారు. సొసైటీ ఏర్పాటు చేయాల నుకుంటే ఎక్సైజ్ అధికారులకు డబ్బులు ఇవ్వలని తెలిపారు. గత కొన్ని ఏండ్ల క్రితం ఎక్సైజ్ కమిషనర్‌గా ఉన్న అకుల్ సబర్వాల్ గౌడ కులాసుల పైన ఆల్ప్రాజం వివిధ రకాలైన మందులు కలుపుతున్నారని, కేసులు పెట్టి ఇబ్బందుల గురి చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు 33 శాతం ఉన్న రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గించాలని, ఈ సందర్భం గా గౌడ జనాకుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని దాబాల, గ్రామాల్లో బెల్ట్ షాపులకు నర్సాపూర్ ఎక్సైజ్ సీఐ పద్మావతి మామూళ్ల మత్తులో నెలనెలా వసూళ్ల దందాగా మార్చి కల్లు దుకాణాలపై అక్రమ కేసులు నమోదు చేస్తుందని ఆవేదన వ్యక్తం చెందారు. ప్రస్తుతం ప్రతికలు దుకాణం నుంచి నెలల మామూలు పోకపోతే మరుసటి రోజు వచ్చి కేసు నమోదు చేస్తుందని ఆవేదన వ్యక్తం పెంచారు. కులవృత్తిని కూడా చేసుకోకుండా ప్రభుత్వ ఉద్యోగులే ఇలాంటి లంచగొండిలవుతే మేము ఎవరికీ చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చెందారు. కౌడిపల్లి గౌడ అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, రాష్ట్ర జిల్లా నాయకులకు రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రతి ఒక్కరిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర దుర్గా గౌడ్, గౌడ కౌడిపల్లి మండల అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, మంగ రమేష్ గౌడ్, పాపన్నపేట మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్, పునరికం గౌడ్, కన్నారం అధ్యక్షులు సత్య గౌడ్, పాల్గొన్నారు.

నిరుపేదలను ఆపదలో ఆదుకోవడమే ప్రజాసేవ



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

నిరుపేదలను ఆపదలో ఆదుకోవడమే నా ప్రజాసేవని లీల గ్రూప్ చైర్మెన్ డాక్టర్ మోహన్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల బాధితులకు ఆయన ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. హవేళి ఘనపూర్ మండలానికి చెందిన మంగలి సతయ్య అనారోగ్యంతో మరణించడంతో కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలుఆర్థిక సాయం అందజేశారు. గ్రామనికి చెందిన నర్సన్న, యశోదకు ఆక్సిడెంట్‌లో కాలు విరగడంతో చికిత్స నిమిత్తం అనారోగ్యంతో ఆమెకు రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. చౌట్ల పల్లి గ్రామానికి చెందిన ముత్యాల అనిత, నర్సింలు కూతురు సమీర వివాహానికి పుస్తేమట్టెలు అందజేశారు. జక్కన్న పేట గ్రామానికి చెందిన యువకులుశీల ప్రభాకర్, మామిళ్ళ మహేష్ 15రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్‌తో మరణించినందున వారి కుటుంబం సభ్యులను ఓదార్చి రూ.10వేల ఆర్థిక సాయం, 50కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందచేశారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్, రామచంద్ర రావ్, స్వరూప, మూగ లక్ష్మయ్య, కృష్ణ, శ్రవణ్, గణపతి మంగలి అశోక్, గుగ్లోత్ శ్రీను నాయక్, గణేష్ నాయక్, సిద్ధయ్య, అంజనేయులు,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ జిల్లా మొదటి బహుమతిని సంగారెడ్డి యువసేన కైవసం

- రూ.20వేల నగదు బహుమతి
- రెండో బహుమతి రూ.10వేలు

నవతెలంగాణ-టేక్మాల్



మండల్లోని కాదులూరు గ్రామంలో దివంగత ఉపాధ్యాయులు భూంపల్లి రాజయ్య జ్ఞాపకార్థకంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు మూడు రోజులపాటు కొనసాగాయి. శుక్రవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హోరాహోరిగా కొనసాగిన జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో మొత్తం 80 టీములు పాల్గొనగాను మొదటి బహుమతి సంగారెడ్డి ప్రవీణ్ టీంకు 20116, రెండో సంగారెడ్డి సోయల్ టీం 10116, మూడో బహుమతి మెదక్ పోలీస్ టీం 50116, నాలుగో బహుమతి వడ్డేపల్లి 20116లకు ఎంపీ ఎమ్మెల్యే చేతుల మీదగా బహుమతులు అందజేశారు. అనంతరం ఎంపీ సురేష్ శెట్కర్ మాట్లాడుతూ బోంపల్లి రాజయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లా స్థాయి క్రీడ పోటీలు నిర్వహిం చినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జోగిపేట్ మార్కెట్ కమిటీ చైర్మెన్ జగన్మోహన్ రెడ్డి, వైస్ చైర్మెన్ సత్యనారాయణ, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, బొంపల్లి రాజయ్య కుటుంబ సభ్యులు మెదక్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు షేక్ , మజార్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాన్ కిషన్, సుధాకర్, కాంగ్రెస్ నాయకులు ఆకులపల్లి పాపయ్య, సర్పని లక్ష్మణ్ , తలారి అవినాష్ సాగర్, వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ పిటీలు ఉపాధ్యాయ బృందాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు



నవతెలంగాణ-గజ్వేల్

సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల హక్కులను కాల రాస్తున్నారన్నారు. రాజ్యాంగం పై దాడి చేస్తూ రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, మీడియా ఫెడరలిజం పై దాడి చేస్తున్నారని మండిపడ్డారు. చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి రైతులు కార్మికులు అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా చట్టాలను తీసుకువస్తూ పెట్టుబడిదారులు సామ్రాజ్యవాదులకు అనుకూల విధానాలను ప్రవేశపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళులు అర్పించిన వారవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి, గజ్వేల్ పట్టణ శాఖ కార్యదర్శి కర్రోలి వెంకట చారి, కేవీపీఎస్ నాయకులు మరాఠీ కృష్ణమూర్తి, నాయకులు బండ్ల స్వామి, మొగుళ్ల రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సిద్ది పేట

పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని నంగునూరు మధిర గ్రామం హుస్సేన్ నగర్, బీసీ కాలనీ, ఘనపూర్ ప్రాథమిక పాఠశాలను,కొండంరాజపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు బోధన తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు చదవడం, రాయడం వంటి అంశాలను నేరుగా పరిశీలించారు. ఘనపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైనా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించి ఎటువంటి అవాంతరాలు లేకుండా చూడాలని సూచించారు. తాజా కూరగాయలతో పౌష్టికాహారం కూడిన భోజనంను పెట్టాలని ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి రుచికరమైన వంటలు చేయాలని మధ్యాన్న భోజన కార్మికులకు సూచించారు. ఆయన వెంట నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి



నవతెలంగాణ-కోహెడ

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని ఇవ్వాలని ఆదేశించారు. ఏమైన సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే దిశగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ సురేఖ, పలు శాఖల అధికారులు ఉన్నారు.

విద్యుద్ఘాతంతో పాడిఆవు మృత్యువాత



నవతెలంగాణ-మద్దూరు

విద్యుద్ఘాతంతో పాడిఆవు మృత్యు వాత పడిన సంఘటన మండలంలోని రేబర్తి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బొమ్మ రమేష్‌కు చెందిన పాడి ఆవును రోజు మాదిరిగానే మేత మేపుతుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి విద్యుద్ఘాతకంతో పాడిఆవు మృత్యువాత చెందింది. దీంతో రూ. 1,20,000 నష్టం వాటిలినట్లు రైతు విలపిస్తూ తెలిపాడు.

ఈ నెల 11 వరకు ఓపెన్ పది, ఇంటర్ ప్రత్యేక అడ్మిషన్లు



నవతెలంగాణ-నంగునూరు

ఓపెన్ స్కూల్ విద్య విధానంలో ఈ విద్యా ఏడాదికి గాను ఈ నెల 11 వరకు ప్రత్యేక అడ్మిషన్ల ద్వారా తుది గడువని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ వెంకట్ స్వామి తెలిపారు. గురువారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ గోడ పత్రికను ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కారణంగా చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ మంచి అవకాశమని ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెగ్యులర్ పది, ఇంటర్‌కు సమానంగా ఓపెన్ పది,ఇంటర్ ఉద్యోగ ఉపాధి అవకాశాలు వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతుందని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి, మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ అన్నారు. శుక్రవారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని 9న ప్రారంభించనున్నారని, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో లబ్ధి చేకూరే విధంగా ఉందన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాలతో పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజిని, కవిత, పద్మ గౌడ్, శారద, సుమలత, లక్ష్మీ పాల్గొన్నారు

విద్యాశాఖలోని సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె సైరన్



నవతెలంగాణ-జగదేవపూర్

తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సూచన మేరకు జగదేవపూర్ మండల విద్యాధికారి మాధవ రెడ్డికి మండల సమగ్ర శిక్ష కమిటీ సమ్మె నోటీస్ అందించారు. నవంబర్ 18న సమ్మె నోటీస్ ఇచ్చి 15 రోజుల్లో సమస్యలు పరిష్కారం చెయ్యాలని కోరారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. కావున మాకు సమ్మె చేయడం తప్పడం లేదు అన్నారు. జిల్లా స్థాయిలో రిలే నిరసన దీక్షలలో సమగ్ర శిక్షా ఉద్యోగులు అందరు సెలవు పెట్టుకొని పెద్ద ఎత్తున హాజరు కావాలని, అదేవిధంగా ఆ నెల10న మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హక్కుల సాధనకై, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ సమగ్ర శిక్షా ఉద్యోగులకు రెగ్యులర్/ పే స్కెల్ అమలు చెయ్యాలని అదే తేదీ నుంచి జరిగే సమ్మెలో ఉద్యోగులు అందరు పాల్గొనాలని జగదేవపూర్ మండల అధ్యక్షులు దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రమణ, గోవర్ధన్,బాలయ్య, కస్తూర్బ పాఠశాల ఉపాధ్యాయులు, రమాదేవి, అరుంధతి, కవిత, పోచమ్మా తదితరులు పాల్గొన్నారు..

నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ తరపున చేయూత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం చేగూరి శోభ కీర్తి. శే రవిల కుమార్తె సంధ్య వివాహానికి టీపీసీసీ సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి వంద కిలోల బియ్యం పంపించారు. ఆ బియ్యాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు అనరాజు నాగరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, తుపాకుల శ్రీనివాస్,అనరాజు రాజు, గౌరబోయిన రాజులు అందజేశారు.

కారు బోల్తా.. బాలుడి మృతి



నవతెలంగాణ-నంగునూరు

కారు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడటంతో కారులో ప్రయాణిస్తున్న బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన నంగునూరు మండలం బద్దిపడగ శివారులో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఇలా ఉన్నాయి. హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్‌కు చెందిన శివరాత్రి రంజిత్‌తో పాటు కారులో శివరాత్రి శివ చరణ్ (10) హుస్నాబాద్ నుంచి సిద్ధిపేటకు ఏపీ 09 సీ ఎన్ 2303 నంబర్ గల ఎర్టీగా కారులో వస్తున్న క్రమంలో బద్దిపడగ శివారులో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొలాల్లో బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న శివరాత్రి శివ చరణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో 108కు ఫోన్ చేయడంతో అందుబాటులో ఉన్న హుస్నాబాద్ 108 అంబులెన్స్ లో టెక్నీషియన్ రాజు ప్రథమ చికిత్స నిర్వహించి సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తున్న క్రమంలో శివ చరణ్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కారులో శివ చరణ్‌తో పాటు బాబాయ్ రంజిత్ కారు నడుపుతూ ప్రయాణిస్తుండగా రంజిత్ కి గాయాలయ్యాయి. ప్రమాదానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయం పై రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ వివరణ కోరగా పిటిషన్ రాలేదని పేర్కొన్నారు.

తల్లిని వేధించిన కేసులో కొడుకుకు జైలు శిక్ష

నవతెలంగాణ-మద్దూరు

తల్లిని శారీరకంగా వేధింపులకు గురిచేసిన కొడుకుకు రెండేళ్ల జైలు శిక్ష, కోర్టు విధించినట్లు మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది ధూల్మిట్ట గ్రామానికి చెందిన కొండూరి శ్రీనివాస్, అనే వ్యక్తి తన తల్లిని శారీరకంగా వేధించిన కేసులో సదరు శ్రీనివాసును అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు ఆయన తెలిపారు. కేసును విచారించిన హుస్నాబాద్ ఏజెఎఫ్‌సిఎం జడ్జి, నిందితుడు శ్రీనివాస్‌కు రెండేండ్లు జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు.

కొండ పోచమ్మ వద్ద పిండవుతున్న కొండలు

- పోచమ్మ సమీపంలో అక్రమంగా సాగుతున్న మట్టి తవ్వకాలు
- రూ.లక్షలాది దండుకుంటున్న అక్రమార్కులు
- పట్టించుకోకుండా చోద్యమాన్ని చూస్తున్న మైనింగ్, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు
- పెట్రేగిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు
- అధికారుల కనుసైగల్లోనే దందా సాగుతోందని ఆరోపిస్తున్న గ్రామస్తులు



నవతెలంగాణ-జగదేవపూర్



మట్టి మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అనడానికి ఇదే నిదర్శనం కావచ్చు కాబోలు కొండపోచమ్మ వద్ద కొండలను పిండి చేస్తున్న సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడక పోవడానికి కారణాలు అనేకం అయ్యి ఉండవచ్చు. ఏది ఏమైనా కొండ పోచమ్మ ఆలయం సమీపంలో కొండలు గుట్టలు ఉండేవి అని భవిష్యత్‌లో చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని పలువురు వాపోతున్నారు. జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన శ్రీ కొండపోచమ్మ ఆలయం ఆలయానికి సంక్రాంతి నుంచి మళ్లీ సంక్రాంతి వరకు ప్రతి రోజు భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి మొక్కులు చెల్లించుకుని దర్శనం చేసుకొని సల్లంగా సుడు తల్లి అంటూ అమ్మవారి దీవెనలు పొందుతారు. అక్కడ ఉన్న చక్కటి కొండలను ప్రకృతిని ఆస్వాదిస్తూ సహపంక్తి భోజనాలు చేస్తారు.అలాంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వద్ద కొంత మంది రియల్టర్లు తమకు ఎదురు చెప్పేవారు లేరు అంటూ ఇష్టారీతిన గుట్ట మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. కొండను ఒక పక్కా నుంచి పూర్తిగా తవ్వేస్తున్నారు. ఎవరైనా అడిగితేగే అది మా భూమి మాకు పట్టా బుక్ ఉంది అంటూ తవ్వకాలు జరుపుతున్నారు. కొండ పోచమ్మ అంటేనే కొండలు గుట్టలు కదా మా భూమి అంటూ తవ్వకాలు జరపడం ఏంటని గ్రామస్తులు, భక్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. తెలంగాణ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఓపక్క హైడ్రా పేరుతో ప్రభుత్వం భూములను, దేవాదాయ భూములను పురాతన ఆనవాళ్లను కాపాడాలి అంటూ ప్రచారం చేస్తున్న కూల్చివేతలు చేస్తున్న ఇక్కడ మాత్రం ఎవరు పట్టించుకోకుండా ఉండడం ఏంటని గ్రామస్తులు వాపోతున్నారు. కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం ఆకుపచ్చని కొండలను, గుట్టలను కూడా లెక్క చేయకుండా పిండి చేసి నాశనం చేస్తున్నారు. ప్రశ్నించిన వారితో అధికారులకు మా..వద్ద ఉన్న ఆధారాలున్నాయి వారే మాకు పర్మిషన్ ఇచ్చారు. మీరెవ్వరు అడగటానికి అంటూ బుకాయిస్తున్నారు. అంటూ గ్రామస్తులు చెబుతున్నారు. పెరిగిన భూమి విలువలను సొమ్ము చేసుకోవడానికి చేస్తున్నారు.

భూమి కోసమా... దాగివున్న గుప్తా నిధుల కోసమా...?

గుట్టను తవ్వేది భూమి కోసం కాదని పూర్వ కాలంలో కొండపోచమ్మ ఆలయం గుట్టలో బావి ఉండేదని ఆ బావిలోపల నిజాం నవాబుల కాలంలో బంగారు ఆభరణాలు వజ్ర వైడుర్యాలు దాచి పెట్టారని పూర్వీకులు చెబుతుండేవారని వాటిని ఎలాగైనా దక్కించుకోవాలని వాటిపై కన్నేసి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వాటికోసమే గుట్టలను కూడా చూడకుండా స్వాహా చేసేందుకు సిద్ధమైనారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు కూడా వారికి వత్తాసు పలకడం ఏంటని అధికారులపై పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామంలో ఎదైనా జరగరాని కీడు సంభవిస్తే భాద్యత వహించేది ఎవరని భయాందోళనలు గ్రామస్తులు ఉన్నారు. అధికారులు వారి వద్ద మామూలు చేతివాటం వల్ల కొండలు పిండవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.

స్థానిక ఎమ్మార్వో కృష్ణమూర్తి

కొండపోచమ్మ ఆలయగుట్టపై జరుగుతున్న విషయంపై స్థానిక తహసీల్దార్ కృష్ణమూర్తిని వివరణ కోరగా వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని గుడి సమీపంలో ఉన్న గుట్టలను తొలగించే హక్కులు ఎవరికి లేవని అది పట్టా భూములైన ఇతరత్రా భూములైన సరే ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గత ప్రభుత్వంలో ఇలా జరగలేదు



10 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఏ ఒక్క దేవాలయ భూములను ఏ ఒక్కరూ ఆక్రమించలేదని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన నియోజకవర్గంలో గల కొండపోచమ్మ అభివృద్ధి కోసం వంద ఎకరాల భూమిని కేటాయించాలని సూచించారు. కానీ ఏ ఒక్కరు కూడా గుట్టను కబ్జాలు కానీ తవ్వి భూమిని ఆక్రమించలేదనీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని మండిపడ్డారు .

మండల బీఆర్ఎస్ మండల నాయకులు దాచారం కనకయ్య

మతోన్మాదుల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల్ స్వామి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మతోన్మాద శక్తుల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల్ స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం లౌకిక ప్రజాస్వామిక దేశం అతిపెద్ద రాజ్యాంగం కలిగినటువంటి వ్యవస్థను కూల్చివేయాలని చూస్తున్నారన్నారు. ఈ రాజ్యాంగాన్ని ప్రజలు ఐక్యతతో కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేసి, ప్రశ్నించిన గొంతుకలను అణచి వేస్తున్నారని మేధావులను, లౌకికవాదులను, ఇప్పటికే అనేక కుట్రలు పని జైలు పంపినటువంటి పరిస్థితులు ఉన్నాయన్నారు. రాబోయే కాలంలో ప్రశ్నించే వారిని మరింత నిర్బంధానికి గురి చేసే పరిస్థితులు వస్తున్నాయని కావున అందరూ కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి అందరు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యుడు దాసరి ప్రశాంత్, నాయకులు కనుక చారి, మండల భాస్కర్, వంగ రవీందర్ రెడ్డి, అభిషేక్ భాను తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎర్రవల్లిలో విజయోత్సవాలు

- చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి ఎల్.సరిత



నవతెలంగాణ-మర్కుక్

ఆరోగ్య తెలంగాణ, సరైన పోషణ లక్ష్యంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి ఎల్.సరిత అన్నారు. శుక్రవారం మర్కుక్ మండలంలోని ఎర్రవల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడి యేడాది పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అంది ఇవ్వడం జరుగుతుందన్నారు. బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పిల్లలు బడికి,పెద్దలు పనికి వెళ్ళాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించామన్నారు. ఐదు ఏండ్లలోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ డేబోర రాణి, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ పి.కిరణ్, అంగన్ వాడీ టీచర్లు నాగ లక్ష్మి, సతోష, స్వప్న రాణి, అంబ భాయి, శ్రీలత, పద్మ, సంతోష, వసంత, ఆశ వర్కర్లు గర్భిణులు, బాలింతలు, మహిళలు, తదితరులున్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బీజేపీ

- ఏఎంసీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్, బీజేపీలు ఓర్వడం లేదని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేక మల్లేశం ,ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీవన్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో ప్రజా సమస్యలు ఏనాడు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 55,143 ఉద్యోగాలను నిరుద్యోగులకు ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం కక్కుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలల్లో ఒక్కరికి ఇల్లు ఇయ్యలేదని, ఇందిరమ్మ పాలనలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. కాంగ్రెస్‌లో ఓనమాలు నేర్చుకున్న కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పై చౌకబారు విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ పని తెలంగాణలో అయిపోయిందని, అందుకే కేసిఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వస్తలేడని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, ప్రధాన కార్యదర్శి వూట్ల శ్రీధర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు గుండెగోని లలిత మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్య మహేష్, మాజీ సర్పంచులు రామడుగు బాలరాజు, బోయిని శ్రీనివాస్, నాయకులు కనకచంద్రం, పుల్లూరి రాజు, శ్రీశైలం, దామోదర్, పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికులుగా పనిచేయాలి

- కాంగ్రెస్ కార్యకర్తలకు బండారు పిలుపు



నవతెలంగాణ-గజ్వేల్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సైనికులుగా పనిచేయాలని పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి నాయిని యాదగిరి పిలుపుని చ్చారు. ఇటీవల ఆన్లైన్ ఎన్నికల్లో యువజన, యూత్ కాంగ్రెస్ తరపున గెలుపొందిన నాయకులకు శుక్రవారం గజ్వేల్‌లో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్‌కు అధికారమిచ్చారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరంగా ఏడాదికాలంగా శ్రమిస్తుంటే ప్రతిపక్షాలు కావాలని జీర్ణించుకోవడంలేదన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని వారు చెప్పారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందని దీని ప్రతిపక్షాలు రాజకీయం చేయడం భావ్యం కాదన్నారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్ర సృష్టించిం దని వారు గుర్తు చేశారు. మహిళలకు బస్సు ప్రయా ణం ఎంతో మేలు జరుగు తుందని పేర్కొన్నారు. అంతే కాకుండా ఉచిత విద్యుత్తు, గ్యాస్ పంపిణీ ఎంతోమంది లబ్ధిదా రులకు నయం జరుగుతుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గజ్వేల్‌లో అభివృద్ధి పనులను పూర్తి చేసినందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ పార్టీది ఉంటుందన్నారు. జిల్లాయువజన కాంగ్రెస్ కమిటీలో ఎన్నికైన వారిని తదితరులను ఘనంగా సన్మానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, పార్టీ సీనియర్లు గోపాల్ రావు, భాను ప్రకాష్ రావు, ప్రశాంత్, విజయ్ కుమార్, నాయకులు ప్రవీణ్, జానీ, సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, కిషోర్, రతన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్ష



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు డిసెంబర్ 6, 7, 9 తేదీల్లో రిలే నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జె. బాలకిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలియజేశారు.ఈ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చి ఏడాది పైన అవుతున్న ఇప్పటికీ నెరవేర్చలేదని, చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నా మా ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరణ చేసి మా న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని తెలియజేశారు. కేజీబీవీ ఉద్యోగస్తులందరూ తప్పనిసరిగా రిలే నిరాహార దీక్షలు, నిరవధిక సమ్మె లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగించాలని తెలియజేశారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సురేందర్ గారు, జిల్లా కోశాధికారి కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు అశోక్, అనిల్, ప్రవీణ్, శ్రీకాంత్, బాలకృష్ణ, ఊర్మిళ, భాగ్యలక్ష్మి శేఖర్, దయానంద్, రాజేష్ వెంకట రంగ రెడ్డి, వెంకట్ రెడ్డి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు,పట్టణ కార్యదర్శి



నవతెలంగాణ-చేర్యాల

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాలు ఉద్యమిం చాలని సీపీఐ(ఎం)సిద్ది పేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు పిలుపునిచ్చారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఐ(ఎం)చేర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంగడి బజారు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం రచించిన అంబేద్కర్ మహనీయుడని, ఆయన అడుగుజాడల్లో నేటి యువత, విద్యార్థులు పయనించాలని సూచించారు. రాజ్యాంగాన్ని మారుస్తామని, మనువాద సిద్ధాంతాన్ని తీసుకొస్తామని ప్రగల్భాలు పలికి మరోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో చావు దెబ్బతిన్నదని తెలిపారు. మోసపూరిత వాగ్దానాలతోటి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రజల సమస్యలు గాలికి వదిలేసి దేశాన్ని దోచుకు తింటున్న అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతుందని విమర్శిం చారు. దేశంలో నిరుద్యోగం, దరిద్రాన్ని పెంచి పోషిస్తుందని, దేశంలో నిరుద్యోగం పెంచడా నికి ప్రధాన కారణం బీజేపీ, ఆర్ఎస్ఎస్ అని వాటి విధా నాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దేశంలో మహిళ పైన అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపో తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారం టీలు అమ లు చేయకుండా ప్రజల సమస్యల్ని పక్కదారి పట్టించే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయన్నారు. ఈ ప్రభుత్వాల పైన పోరు నడిపేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన మంచిని నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలకు వివరించి అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు పోలో జు శ్రీహరి, శాఖ కార్యదర్శి ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ, బోయిని మల్లేశం, రాళ్ల బండి చందు, ఎండి.నూర్బీ, బి.రమ, ఎండి.అజ్గర్, నక్క బాలరాజు పాల్గొన్నారు.

నేటి ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలి

- జిల్లా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండల భాస్కర్, చొప్పరి రవికుమార్‌ల పిలుపు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 7న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ అనుబంధం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండల భాస్కర్, చొప్పరి రవికుమార్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత ప్రయాణం వల్ల తమ జీవనోపాధి దెబ్బతిన్నదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు.ఆ హామీ అమలు పరచకపోవడం వల్ల కార్మికులకు ఉపాధి లేక తమ కుటుంబాలను పస్తులు ఉంచవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. డ్రైవర్లపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సీఐటీయూ, బీఆర్‌టీయూ తదితర సంఘాల ఆధ్వర్యంలో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని శనివారం బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, యాక్సిడెంట్ భీమాను రూ. 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలని, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలని, 50 ఏండ్లు నిండిన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని, ఆటో డ్రైవర్‌ల ఆటోలకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలు కేటాయించాలని తదితర డిమాండ్లతో నిర్వహించే బంద్‌లో పాల్గొని అనంతరం చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లాలోని డ్రైవర్లు అధిక సంఖ్యలో హాజరై పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపాక కుమార్, రవి, ఆంజనేయులు, శ్రావణ్, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో ప్రజలకు కష్టాలు



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు పెరిగాయని పీఏసీఎస్ జగదేవపూర్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు అన్నారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ చంద్రబాబు, వైస్సార్ హయాంలోనూ జలదోపిడీ జరుగుతున్నా నోరు మూసుకున్నారన్నారు. ఆరోగ్యం బాగా లేకున్నా రైతుల కోసం తిరుగుతున్న తెలంగాణ పోరాట యోధుడు కేసీఆర్ అని కితాబిచ్చారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. రైతు బంధు రూ.15 వేలు, అన్ని పంటలకు ఇస్తాన్నన రూ.500 బోనస్ ఎటు పోయాయని ప్రశ్నించారు. కేసీఆర్ ఎప్పుడైనా చేయగలిగిందే చెప్పాడని చెప్పిందే అమలు చేసి చూపించాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో బీఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెడుతున్నారని పోలీసులను అడ్డం పెట్టుకునే పాలన చేసే అక్రమ కేసులు పెడుతున్నరన్నారు. బీఆర్ ఎస్ కార్యకర్తలనూ వేదిస్తే ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ మోసపు మాటలనూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రజల కష్టాలు మరింత పెరిగాయని వీటినే ప్రజల్లోకి విసతృతంగా తీసుకెళ్లాలన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

-మండల వ్యవసాయ అధికారి నరేష్



నవతెలంగాణ-రాయపోల్

రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తే అదిక లాభాలు పొందవచ్చని రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రామారం గ్రామ పరిధిలోని ఆయిల్ పామ్ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు ఆయిల్ పామ్ పంటల సాగు లాభాలు, సాగు మేలుకువల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంటకు నీరు ఎప్పుడు ఇవ్వాలి, సమయానికి ఎరువులు వెయ్యాలని సూచించారు. ఆయిల్ ఫామ్ పంట పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీలు డ్రిప్ పై 90-95 శాతం ఉందన్నారు. మొక్కలు కూడా సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా ఆయిల్ పామ్ వేసిన రైతులకు మొదటి నాలుగు ఏండ్ల వరకు మొత్తం రూ.42 వేలు రైతుకు ప్రోత్సాహకంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఆయిల్ పామ్‌కు టన్నుకు రూ.19 వేలు ఉందని సరాసరిగా ఆయిల్ ఫామ్ 10-15 టన్నుల దిగుబడి వస్తుందని తెలపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళ్లు

-కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నాయకులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి, కేవీపీఎస్ మర్కుక్ మండల అధ్యక్షులు పొట్టోళ్ల దాసు మాట్లాడుతూ మతోన్మాద శక్తుల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని అని అన్నారు. దేశంలో రాష్ట్రంలో దళితులపై దాడులు అనేకం జరుగుతున్నాయని దాడులు అరికట్టాలని కుల వివక్షత చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ బాలరాజు, సీనియర్ జర్నలిస్టులు తుమ్మ కృష్ణ, మొండి బిక్షపతి, డి కృష్ణ, పరశురాం, నరేష్, మొండి రమేష్ ,కమ్మరి సాయి , తదితరులున్నారు.

ఉరి వేసుకొని యువకుడి మృతి



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం సిరిసనగండ్ల గ్రామానికి చెందిన చెంది భాను (22) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చెంది భాను గత మూడు నెలల నుంచి ఏమి పని చేయకుండా తిరుగుచు డబ్బుల కోసం తన తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టాడు. వారి ఆర్థిక స్తోమత బాగలేక మృతుని తల్లిదండ్రులు చెంది భూమయ్య, యాదవ్వలు తన కూతురు కార్తీకను మేనవారికి ఇచ్చి పెళ్లి చేయడానికి నిర్ణయించినారు. అందుకు భాను చెల్లెలును మేనవారికి ఇవ్వవద్దనీ విభేదిస్తూ ఇంట్లో గొడవలు పడ్డాడు. తల్లిదండ్రులు, చెల్లె కూలిపనికి వెళ్ళగా భాను ఇంటి వద్దే ఉన్నాడు. కూలిపని ముగించుకోని ఇంటికి వచ్చేసరికి ఇంట్లో చీరతో ఉరి వేసుకోని చనిపోయినాడు. మృతుడి తల్లి యాదవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ సీఐ తెలిపాడు.

డిగ్రీ కాలేజీలో చెత్త సేకరణ



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ప్రజా పరిపాలనలో భాగంగా మున్సిపల్ విభాగము, ఎన్ఎస్ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో ఫ్లాగ్గింగ్ (చెత్త సేకరణ) కార్యక్రమం నిర్వహించారు. డిగ్రీ కళాశాల ఆవరణంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కె.మాధవి, ఎన్. వనిత, డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. అయోధ్యరెడ్డి, డా.ఎం.శ్రద్దానందం, కే.విశ్వనాథం, బి కృష్ణయ్య, డా॥ డి. పుణ్యమ్మ జి. బాలకిషన్, డి నగేష్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితాలను పాడుచేసుకోవద్దు



నవతెలంగాణ-కోహెడ

యువత గంజాయి, మత్తు పదార్థాల భారినపడి జీవితాలను పాడుచేసు కోవద్దని ఎస్సై అభిలాష్ అన్నారు. శుక్రవారం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రాంతాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్న వారిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు వ్యసనాలకు భానిసకాకుండా కనిపెట్టాలని సూచించారు. అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే 100కు కాల్ చేయాలని సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్‌లు ఉన్నారు.

పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం జరిగిన పలు వివాహాలకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీ లక్ష్మి ఆప్టికల్స్ విజన్ ఐ కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, మాజీ ఎంపీపీ కరుణాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, మండల, పట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం, నాగేశ్వరరావు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జింకల పర్వతాలు యాదవ్, డాక్టర్ గదరాజు చందు, నాయకులు శివగారి అంజయ్య, కోతి దాసు, చింతల పరుశ రాములు, యాట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళ్లు



నవతెలంగాణ-మర్కుక్

కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి , అక్షరాన్ని అయధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యాంగ నిర్మాత డా,,బాబా సాహెబ్ అంబేద్కర్ అని మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మెన్ జాలని యాదగిరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో ఆయన అధ్వర్యంలో అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా మర్కుక్ మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి, కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరిలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు చిన్ని కృష్ణ, ఉపాధ్యాయులు నర్సింలు, కమలాకర్ రెడ్డి,నాయకులు గ్యారా మల్లేశం, బబ్బూరి జగదీష్, కొంతం గణేష్, కొండ బాల కృష్ణ, అనిల్, విద్యార్థులు, తదితరులున్నారు.


10న సామూహిక బిక్ష

బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్ధిపేట లోని అయ్యప్ప స్వాములందరినీ ఒక దగ్గరకి చేర్చి, హిందూ ఐక్యతను చాటడానికి 10న పట్టణంలోని శక్తి గార్డెన్ లో అయ్యప్ప దీక్ష స్వాములకు మహా సామూహిక భిక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి దూది శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న శక్తి గార్డెన్ లో భిక్ష కార్యక్రమం ఉంటుందని, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మర్పడగ చెరువులో కొండచిలువ కలకలం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం మర్పడగ ఊర చెరువు నీటిలో కొండ చలువ చిక్కింది. గ్రామానికి చెందిన మత్స్యకారులు శుక్రవారం చెరువులో చేపలు పట్టడానికి వలవేశారు. వలకు పెద్ద కొండచిలువ చిక్కింది. దానిని వారు వెంటనే చంపివేశారు. పెద్దగా ఉన్న కొండచిలువ కనబడడంతో కలకలం లేపింది

అంబులెన్స్ వాహనం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ -దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలో సేవలందిస్తున్న 108 అంబులెన్స్ వాహనంలో శుక్రవారం జిల్లా కో ఆర్డినేటర్ హరి రామకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్ వాహనంలో గల అత్యవసర మందులు, పరికరాలు, ఆక్సిజన్, పలు రికార్డులను పరిశీలించారు. 108 సిబ్బంది అందిస్తున్న సేవలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ టెక్నీషియన్ భాను, పైలట్ నర్సింలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బ్యాటరీ దొంగలతో బెంబేలెత్తుతున్న రైతులు

- వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాక్టర్లే లక్ష్యం చేసుకుంటున్న దొంగలు
- మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో సుమారు 40 బ్యాటరీల వరకు చోరీ
- పెట్రోలింగ్ పెంచాలంటున్న రైతులు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూళ్మిట్ట, మండలాల్లో వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాక్టర్లే లక్ష్యంగా పెట్టుకొని ట్రాక్టర్ బ్యాటరీలను చోరీ చేస్తున్న దొంగలు. మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో వరసగా ట్రాక్టర్ బ్యాటరీల దొంగతనాలు సుమారు 40 వరకు జరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొద్దంతా పొలం దున్ని సాయంత్రం వ్యవసాయ బావుల వద్ద తమ ట్రాక్టర్లను వ్యవసాయ పొలంలో వదిలి వచ్చి ఉదయం వెళ్లి చూసేసరికి ట్రాక్టర్ బ్యాటరీలు చోరీకి గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్ బ్యాటరీలు చోరీ అవుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు ఎన్నో చేసిన కానీ పోలీసు అధికారులు ట్రాక్టర్ బ్యాటరీల దొంగలను ఇప్పటివరకు పట్టుకున్న దాఖలాలు లేవు. ట్రాక్టర్ బ్యాటరీల దొంగతనాలతో రైతులు బెంబేలెత్తుతున్నారు. మద్దూరు మండలంలోని నర్సాయ పల్లి, గ్రామంలో గ్రామానికి చెందిన చల్ల హనుమంత రెడ్డి, చల్ల సుదర్శన్ రెడ్డి, కవ్వం భాస్కర్ రెడ్డిలు గురువారం తమ వ్యవసాయ భూములను దున్ని వ్యవసాయ పొలంలో ట్రాక్టర్లు పెట్టి ఇంటికి వెళ్లారు, ఉదయం వచ్చి చూసేసరికి ట్రాక్టర్ బ్యాటరీలు చోరీకి గురి కావడంతో ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరుస ట్రాక్టర్ బ్యాటరీ చోరీకి పాల్పడుతున్న దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని రైతులు కోరుతున్నారు.

టికెట్ ధరలు పెంచి నిలువు దోపిడే

- థియేటర్ ఎదుట డీవైఎఫ్ఐ నాయకుల ధర్నా



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర కళామందిర్‌లో పుష్ప 2 సినిమాకు థియేటర్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా సినిమా టికెట్ ధరలను పెంచి ప్రేక్షకులను, అభిమానులను నిలువున దోస్తునారని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివరాజ్ విమర్శించారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర కళామందిర్ ఎదుట డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ థియేటర్లలో ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్, డ్రెస్ సర్కిల్ వంటి క్లాసులు ఉన్నప్పటికీ వీటన్నిటిని పక్కనపెట్టి థియేటర్లో ఒకే ధరగా రూ.300, 500లకు టికెట్లు అమ్ముతున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరలు పెంచి ప్రజలను,ప్రేక్షకులను మోసం చేస్తున్న థియేటర్‌ను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు.సంబంధిత అధికారులు, పోలీసులు థియేటర్లను సందర్శించి పెంచిన ధరలను తగ్గించే విధంగా, కనీస సదుపాయాలు లేని థియేటర్లపై, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న థియేటర్లను తక్షణమే మూసివేసే చర్యలు చేపట్టాలని కోరారు. విషయం తెలుసుకున్న పోలీసులు నిరసనకారులచే ధర్నా విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజు నాయక్, గిరిజన సంఘాల నాయకుడు బానోత్ అనిల్ నాయక్, జవహర్ లాల్ నాయక్, తిరుపతి, గణేష్, తదితరులున్నారు.

సినిమా థియేటర్ పై ఆర్డీవోకు ఫిర్యాదు

హుస్నాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర కళా మందిర్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ప్రభుత్వ నిబంధనలు పాటించని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు శుక్రవారం హుస్నాబాద్ ఆర్డీవో రాంమ్మూర్తికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, పిట్టల బాలయ్య, సీపీఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, కాల్వల ఎల్లయ్య, పాల్గొన్నారు.

హరీశ్‌రావు అరెస్టు అప్రజాస్వామికం




నవతెలంగాణ-మర్కుక్

మాజీ మంత్రి ,సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అరెస్టు అప్రజాస్వామికమని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌లు ఎద్దేవా చేశారు. శుక్రవారం వారు మర్కుక్ లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని నిర్బంధపు దమన కాండతో, ధృతరాష్ట్ర దుర్యోధన పాలనగా రేవంత్ రెడ్డి మార్చాడని , దుర్మార్గపు పాలన నసాగిస్తున్నాడని సీఎం అయిన నాటి నుంచి అక్రమ అరెస్టులు నిర్బంధపు కాండ కొనసాగిస్తున్నాడన్నారు. ప్రజల శ్రేయస్సును గాలికి వదిలి కేవలం ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పైన అధినాయకుల పైన ముఖ్యంగా హరీశ్ రావు పైన కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డికి ఓట్లు వేసి మోసపోయారన్నారు. కాంగ్రెస్ ముసుగులో ఉన్న తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని గ్రహించ లేకపోయామని తెలంగాణ ప్రజలు బాధపడుతు న్నారన్నారు. తెలంగాణ 4 కోట్ల ప్రజల గొంతుక హరీశ్ రావును రెండు రోజుల నుంచి అక్రమంగా నిర్బంధిస్తున్నారని, అక్రమ అరెస్ట్ నేడు హౌస్ అరెస్ట్ చేస్తూ గొంతు నొక్కలని చూస్తున్నాడని ఇది సరైనది కాదని , రేవంత్ రెడ్డి పంత మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. గురుకుల విద్యార్థుల పైన దృష్టి పెట్టి ,విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ వేయాలన్నారు

ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందిస్తున్న సీఎం

- యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి పల్లి అనూఫ్



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందిస్తున్నది గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి పల్లి అనూఫ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం కార్యక్రమాలు ముందు వెళ్తున్నాయని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి గతంలో సాధ్యమైనంతవరకు చేయడం జరిగిందని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులపై నర్సారెడ్డి దృష్టి పెట్టినట్లు అన్నారు. మున్సిపల్ పరిధిలోని రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్డు పనులు పూర్తి చేసేందుకు కసరత్తు జరుగుతుందన్నారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పనులు ముందు సాగేలా ప్రయత్నాలు జరుగుతున్నాయ న్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలు అమలు జరుగుతు న్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం గజ్వేల్ నియోజక వర్గంలో అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం చేసిందని అందుకే అనేక పనులు పెండింగ్లో పడ్డట్టు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి నర్సారెడ్డి ఇప్పటికే తీసుకుపోయినట్లు అన్నారు. మున్సిపల్ పరిధిలో రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు.

రుణమాఫీ రూ.2 లక్షలు చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి



నవతెలంగాణ-చేర్యాల

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్, 50వేల ఉద్యోగాలు, ఫ్రీ 200 యూనిట్ల విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, గత వైయస్సార్ ఆయాంలోనే రుణమాఫీ జరిగిందని తిరిగి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని, దేశంలోనే తెలంగాణలో అత్యధికంగా వరి ధాన్యం పండిస్తున్నారని తెలిపారు. ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవాలు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి కొమ్మూరి పూలమాల వేసి నివాళులర్పించారు.

బాలసదనంను సందర్శించిన స్వాతి రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ, సిద్ది పేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికారసంస్థ చైర్ పర్సన్ సాయి రమాదేవి ఆదేశాలతో పట్టణంలోని బాలసదనమును సందర్శించినట్లు డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి తెలిపారు. అక్కడ పిల్లలతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. బాల్యవివాహాల గురుంచి పిల్లలు నాటకన్ని ప్రదర్శించారు. పిల్లలకు చట్టాల గురుంచి, చదువు విలువ, బాల్య వివాహాల గురుంచి ఆమె తెలిపారు. తరగతి గదులని, పరిసారాలను సిబ్బంది విధులకి సరిగ్గా హాజరు అవవుతున్నర లేదా అని రిజిస్టర్‌ని పరిశీలించారు. భోజన నాణ్యత, వంటగది పరిసారాలు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెట్ మమత, జిల్లా చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ రాము, సీడబ్ల్యూ భాగ్య శిశు గృహ మేనేజర్ రాజు, న్యాయసేవా సిబ్బంది పాల్గొన్నారు.



దుబ్బాక కాలువ బ్రిడ్జిపై తేలిన ఇనుప చువ్వలు

- పట్టించుకోని ఇరిగేషన్, ఆర్‌అండ్ బి అధికారులు




నవతెలంగాణ-తొగుట

బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు మల్లన్న సాగర్ ప్రాజక్టు నిర్మించారు. ప్రాజెక్టు నుంచి మండలాలకు, నియోజవర్గలకు, జిల్లాలకు నీటిని తరలించేందుకు కొండపోచమ్మ, దుబ్బాక కాలువలు నిర్మాణం చేశారు. కాలువ నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ, పీఆర్ రోడ్ల అడ్డంగా ఉన్న ప్రాంతాలలో బ్రిడ్జిలను నిర్మించారు. తొగుట నుంచి సిద్ది పేటకు వెళ్ళే రోడు మెట్టు సమీపంలో దుబ్బాక కాలువ నిర్మాణం చేసిన బ్రిడ్జిపై వేసిన సిమెంటు పూర్తిగా తేలిపోయింది. అందులో వేసిన ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి వేళల్లో, చీకటి సమయాలలో బైకులపై అనేక మంది ప్రయాణం చేస్తుంటారు. ఇనుప చువ్వలు పైకి తేలి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కానీ అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తు న్నారు. రోడ్డుపై ఇంత ప్రమాదకరంగా ఇనుప చువ్వలు తేలి ఇబ్బందికరంగా ఉన్న ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించక పోవడం బాధాకరం అని అవేదన వ్యక్తం చేస్తున్నారు. వందల సంవత్సరాల, దశాబ్దాల క్రితం నిర్మించిన పురాతన బ్రిడ్జిలు ఇప్పటి వరకు చెక్కుచెదరకుండా ఉంటే ఐదు ఏండ్ల క్రితం నిర్మాణం చేసిన బ్రిడ్జిపై ఇనుప చువ్వలు ప్రమాదకరంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నాణ్యత ఏ స్థాయిలో ఉందో అధికారులు నిర్ధారణ చేయాలని అంటున్నారు. రాజీవ్ రహదారి దుద్దెడ వద్ద ఉన్న టోల్గేట్ నుంచి తప్పించుకోవడానికి ఈ రోడ్డుపైన భారీగా వాహనాలు వెళుతున్నాయని అన్నారు. అధికంగా వాహనాలు తిరగడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతింటున్నది మండిపడుతున్నారు. ఇప్పటి కైనా ఇరు శాఖల అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

చెత్త సేకరణలో మున్సిపల్ అగ్రస్థానంలో ఉండాలి

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, కమిషనర్ నరసయ్య






నవతెలంగాణ-గజ్వేల్

తడి పొడి చెత్త సేకరణలో మున్సిపల్ అగ్రస్థానంలో ఉండాలని దీనికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న. రాజమౌళి మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు అన్నారు. ప్రజా పాలన దినోత్సవ భాగంగా తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వారు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో ఈ కార్యక్రమాన్ని కౌన్సిలర్ గుంటక శిరీష రాజు అధ్యక్షతన వహించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్త వాళ్ళ కలిగి ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమ దానం చేయాలని తడి పొడి చెత్తను వేరు చేసి ప్రతి రోజు వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని తెలిపారు. తడి పొడి, హానికర చెత్త సేకరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కై కృషి చేయాలన్నారు. అలాగే చెత్తను రోడ్డు మీద కానీ మురికి కాలువలో, వార్డులలో ఖాళీ ప్రదేశాలలో కానీ వేయరాదని అలా వేసిన వారిని గుర్తించి వారికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీనీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిడడానికి కృషి చేయాలన్నారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తున్న వారిని శాలువాతో సన్మానిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రోజు ఒక వార్డ్‌లో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై కూడా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటిలో కూడా ప్లాస్టిక్ కానీ, డైపర్లను గాని ఇతర వస్తువులను వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ కౌన్సిలర్ రజిత, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, వార్డ్ అధ్యక్షులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అసోసియేషన్ నాయకులు నారాయణ రెడ్డి అన్నారు. యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును చిత్తు చేసుకుంటున్నారన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో రన్ ఫర్ ఆంటీ డ్రగ్స్ కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 13 నుంచి డిసెంబర్ 25 వరకు ప్రతి గ్రామంలో టూ కే ,త్రీ కే రన్నింగ్ పోటీలను నిర్ణయించామన్నారు. యువత శారీరకంగా మానసికంగా దూరంగా ఉండేందుకు రన్నింగ్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రన్నింగ్ పోటీల ద్వారా గ్రామంలో రన్ ఫర్ ఆంటీ డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు యువత మత్తుకు బానిస కాకుండా ఉండేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో నిర్వహించే రన్ ఫర్ ఆంటీ డ్రగ్స్ కార్యక్రమంలో యువతతో పాటు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మల బాలరాజు నైపుణ్య ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఐలయ్య, కాశరాజు, రమేష్,, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, సంగీత నాటక అకాడమీ చైర్మెన్ అలేఖ్య




నవతెలంగాణ-కోహెడ

రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, సంగీత నాటక అకాడమీ చైర్మెన్ పుంజాల అలేఖ్యలు అన్నారు. శుక్రవారం ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సంగీత నాటక అకాడమీ కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆటపాటలతో ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతున్నట్లు సమాచారంతో అధిక సంఖ్యలో ప్రజలు రాగా తాను రాలేదని నిరుత్సాహం చెందవద్దంటూ చరవాణితో సభలో మంత్రి మాట్లాడి ఉత్తేజాన్ని నింపారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 116 కోట్ల మంది మహిళలు రూ.4 వేల కోట్ల ఉచిత ప్రయాణాన్ని ఆర్టీసీ బస్సుల్లో చేశారన్నారు. అనంతరం కలెక్టర్, సంగీత నాటక అకాడమీ చైర్మెన్ అలేఖ్య మాట్లాడుతూ సెట్‌విన్‌తో వృత్తి నైపుణ్య కోర్స్‌లను నేర్చుకొని అభివృద్ధి చెందాలంటూ సూచించారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలుపొందని వారు లబ్ది పొందని వారు ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవ కేంద్రాలలో మీ దరఖాస్తులను సరి చేసుకుంటే లబ్ధి పొందవచ్చునన్నారు. మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్, రెండు లక్షల రుణమాఫీ, ఇందిరా మహిళా శక్తి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, డ్రగ్స్ నివారణ, మహిళలకు ఉచిత బస్సు, రైతు భరోసా లాంటి పథకాలపై సంగీత నాటక అకాడమీ కళాకారుల ఆటపాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మెన్ బోయిని నిర్మల జయరాజ్, హుస్నాబాద్ సహకార సంఘం అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, ఏసీపీ సతీష్, డీపీఆర్‌వో రవికుమార్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రవీణ్, తహాశీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీవో శోభ, సీనియర్ నాయకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, బస్వరాజ్ శంకర్, వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాలకు హాజరైన రేషన్ డీలర్ల రాష్ట్ర కార్యవర్గం

- సిద్దిపేటలో వివాహానికి, ప్రజ్ఞాపూర్‌లో ఎంగేజ్మెంట్‌కు హాజరైన నాయకులు
- రేషన్ డీలర్ల కోసం ఎంతైనా శ్రమిస్తా, ఎంత దూరమైనా వస్తా..
- రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు





నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

అనునిత్యం రేషన్ డీలర్ సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాయకులు నాయి కోటి రాజు అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో ప్రజ్ఞాపూర్‌లో డీలర్ల శుభకార్యాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యపై రాష్ట్ర రేషన్ డీలర్లకు అండదండగా ఉంటానని వారి అభ్యున్నతికై పనిచేస్తున్నానన్నారు. సిద్దిపేట పద్మనాయక వెలుమా ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, సిద్దిపేట రేషన్ డీలర్ వంగరి నాగరాజు తమ్ముని వివాహానికి హాజరై నవదంపతులను ఆశీర్వదించమన్నారు. అనంతరం ప్రజ్ఞాపూర్ రేషన్ డీలర్ గుజ్జ వెంకటేశం కూతురి ఎంగేజ్మెంట్‌కు హాజరయ్యామని తెలిపారు. గత 20 ఏళ్లుగా రాష్ట్ర రేషన్ డీలర్ల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ కార్యవర్గాన్ని నడుపుతున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గులాం అహ్మద్ అజీజ్, జిల్లా అధ్యక్షులు కూరప్రకాశ్, మనయ్య, గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమేష్, ఉపాధ్యక్షులు వజీర్ ఖాన్, చెప్యాల రాజు, వెంకటేశం, సత్తన్న, వెంకటరెడ్డి, నాగభూషణం, మహేందర్, నారాయణ, దుబ్బాక అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు పద్మ భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనను తలపిస్తున్న రేవంత్ రెడ్డి పాలన

- బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాటి జస్వంత్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

వింత పోకడలతో కేసీఆర్ పాలన గతంలో సాగగా అదే దారిలో రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు మొదటి జస్వంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఏడాది పాలన ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం ముందు ఇచ్చిన హామీలను ఏడాది అయిన అమలు చేయకపోవడం ప్రభుత్వం పూర్తిగా విఫ్లమైందని విమర్శించారు. ఒకటి రెండు ప్రారంభించిన మిగతా వాటికి దిక్కే లేదన్నారు. గత ప్రభుత్వంలో అవలంభిస్తున్న తీరును కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని పేర్కొన్నారు. రైతుల ధాన్యం కల్లాలోనే ఉందని కొనుగోలు చేసే ప్రభుత్వం దిక్కు లేదన్నారు. అప్రకటిత వర్షాలు పడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. రైతులను దళారుల ను ఆశ్రయించి ధాన్యాన్ని విక్రయించాలని ఒత్తిడి తీసుకురావడంతో ఏమి చేయలేక విక్రయించుకుంటున్నార న్నారు. పత్తి రైతుకు సీసీఐ కేంద్రాలు ఇబ్బందులు గురిచేస్తున్నాయని విమర్శిం చారు. తేమ శాతం పేరుతో సీసీఐ కేంద్రాల్లో రైతులను రోజుల తరబడి ఎండబ ెట్టుకొని విక్రయించుకోవాలని అధికారులు చెప్పడం దీంతో రైతులు



పత్తిని తక్కువ ధరలకు అమ్ముకొని పూర్తిగా గిట్టుబాటు ధరలు కోల్పోతున్నారని అన్నారు. సిద్దిపేట జిల్లాలో పత్తిని పండించిన రైతులు చాలావరకు ఉన్నారని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ముగ్గురు మంత్రులున్న రైతు సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు 420 వరకు ఉన్నాయని ఇందులో అమలుకు నోచుకోవడం లేదన్నారు. మహిళలకు రూ.2500లు, పింఛన్ రూ.4 వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం చెప్పిందన్నారు. అంతేకా కుండా పెళ్లిళ్లు చేసుకునే కూతుర్లకు రూ.లక్ష, నగదు తులం బంగారం చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపో వడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్‌లో ఐక్యత లేదని దీనితో ముఖ్యమంత్రి, మంత్రులు వేరువేరు దారుల్లో నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శిం చారు. రుణమాఫీ విషయంలో సీఎం ఒక్క మాట అయితే మంత్రులని మరొక మాట ఉందని చెప్పారు. రూ.2 లక్షల పైగా రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు నామమాత్రంగా చేసి చేతులు దులుపేసు కున్నాం ్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక నిర్ణయాలు తీసుకొని ప్రజా ఆదరణ పొందుతున్నా రన్నారు.

పిల్లలకు అన్నప్రాసన



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలం రామవరం సెక్టార్ పరిధిలోని బంగారులోద్ది, చింతల తండా అంగన్ వాడి కేంద్రాల్లో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు సామూహిక సీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమంను సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ జయమ్మ హాజరై మాట్లాడుతూ మూడేండ్లు పూర్తయిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఎంతో సహకరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రేవతి, సరోజన, పిల్లతల్లులు, పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందుకున్న విజయ్



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ముబారాస్పూర్ గ్రామానికి చెందిన నీరుడి విజయ్ ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-4 నోటిఫికేషన్‌లో ఉద్యోగం సాధించాడు. కాగా మంగళవారం తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువ సంకల్ప సభలో నియామక ఉత్తర్వులు అందుకున్నాడు. కాగా ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నోటిఫికేషన్‌లో ఎంపికైన 8 వేలకు పైగా అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. విజయ్ గజ్వేల్ ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల (ఎడ్యుకేషన్ హబ్) లో పోస్టింగ్ పొందినట్లు ఒక ప్రకటనలో తెలిపాడు. విజయ్ మారుమూల ప్రాంతానికి చెందినప్పటికీ అటు పేదరికం ఇబ్బంది పెట్టిన తట్టుకొని నిలబడి ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు మాజీ సర్పంచ్‌లు దార సత్యనారాయణ, యాదగిరి, మాజీ ఎంపీటీసీ తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ స్వామి, గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

బియ్యం గింజలతో అంబేద్కర్ చిత్రం

నవతెలంగాణ-గజ్వేల్

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బియ్యం గింజలను ఉపయోగించి అంబేద్కర్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్తి అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్ అన్నారు. పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా జాతి నడిపించిన మహానుభావుడు ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు.

అంగన్వాడీ కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాలు

-ఐసీడీఎస్ సూపర్వైజర్ షబానా

నవతెలంగాణ-రాయపోల్

సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. ఐదు ఏండ్లలోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రామలక్ష్మి,సవిత,కల్పన, రమణ, ఆయాలు,మహిళలు పాల్గొన్నారు.

అమ్మవారి వార్షికోత్సవ పూజలు

-ప్రత్యేక పూజలు, అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



మిరుదొడ్డి మండల కేంద్రం లోని శ్రీ మహంకాళి దేవాలయంలో వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మహిళలు మంగళ హారతులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాపు సంఘం సభ్యులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఏడాది ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని పురోహితుడు రాజ పున్నయ్య శర్మ సూచించారు. వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ కాలుష్యం మానవ మనుగడకే ముప్పు

-డాక్టర్ నారాయణరావు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మెయిన్ రోడ్‌లో పిడ్‌చెడ్ చౌరస్తా వద్ద జాతీయ కాలుష్య నియంత్రణ వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు పర్యావరణ కాలుష్య నియంత్రణ మీద శబ్ద కాలుష్యము, వాయు కాలుష్యం వల్ల మనిషి మనుగడకే ముప్పు ఉందని సిద్దిపేట జిల్లా నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం కాలుష్యం వల్ల మానవాళికి ముప్పు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని శబ్ద కాలుష్యము, వాయు కాలుష్యము విపరీతంగా రోజురోజుకు పెరిగిందన్నారు. మనమందరం అప్రమత్తంతో ఉండాలని లేదంటే, మనిషి జీవన ప్రమాణ స్థాయిని తగ్గిస్తుందని, చెట్లు బాగా పెంచాలని పర్యావరణ రక్షించుకోవడం మన చేతిలో ఉందన్నారు. స్విచ్ ఆఫ్ ఫర్ క్లీన్ ఏయిర్" చేసుకోవాలి, ఇంధనం ఆదా చేసుకోవడం, రెడ్ సిగ్నల్ పడ్డప్పుడు వెహికల్ ఇంజన్ ఆఫ్ చేసుకోవాలన్నారు. ఒక్కొక్కరు ఒక వెహికల్ బదులు సామూహిక ప్రయాణం వల్ల వాయు కాలుష్య నివారణ చేపట్టాలన్నారు. అనంతం ము గజ్వేల్ క్లస్టర్ పరిధిలోని వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి పర్యావరణ కాలుష్యం మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరిగిరి పల్లి వైద్యాధికారి డాక్టర్ బల్వీర్ సింగ్. సిహెచ్ఓ .కే .రవీందర్ రెడ్డి జిల్లా కోఆర్డినేటర్స్ రాజేందర్, వెంకటరమణ, ఫార్మసిస్ట్ నరసింహులు, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ల్యాబ్ టెక్నీషియన్ రాము, వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసిన సాకి ఆనంద్

నవతెలంగాణ-సిద్ధిపేట



ఇటీవల డిసెంబర్ 1న పెద్ద ఎత్తున జరిగిన మాలల సింహ గర్జన సభ విజయవంతం అయినా సందర్భం గా,సభ విజయవంతానికి కారణమైన చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామినీ కలిసి శాలువాతో సత్కరించినట్లు కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మాలల అందర్నీ ఒక తాటిపైకి తీసుకు వచ్చినందుకు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్, నటరాజు, కిషన్ గ పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరించడానికి రావద్దు

నవతెలంగాణ-సిద్ధిపేటఅర్బన్



సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి రావద్దని అధికారులు ఫోన్ చేశారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ మాల యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పోలీసులు ఎలాంటి ఎస్కార్ట్ ఇవ్వకుండా నిరాకరణ చేశారని మండిపడ్డారు. తనకు ఎస్కార్ట్ అవసరం లేదని తనకు అంబేద్కర్ ఏ రక్షణ అని పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ చేసిన స్థలానికి పట్టా ఇవ్వాలని ఇదివరకే కలెక్టర్‌కు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ స్థలం యొక్క సమస్యను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన సానుకూలంగా స్పందించాలని తెలిపారు. ఈ స్థలంపై ఎంత పెద్ద వ్యక్తులు అడ్డుపడ్డ పట్టా ఇప్పించి తీరుతానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ అంటేనే కాంగ్రెస్‌కు భయం

-సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దరిపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-సిద్దిపేట



బీఆర్ఎస్ అంటేనే కాంగ్రెస్ సర్కార్ భయపడి పోతుందని సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దరిపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకు లు ఆదాబ్ మెహిజ్, గంధం రాజు యాదవ్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ అక్రమంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ పాలన అంటే నిర్బంధ పాలన అని కాంగ్రెస మరోసారి రుజువు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ నేత దేశమంతా చేతిలో రాజ్యాంగం పట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అంటూంటే, కాంగ్రెస్ పాలిత తెలంగాణలోనే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే చర్యలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతుందన్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు మీద అక్రమ కేసు బనాయించవద్దని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ఎలాగైనా అరెస్టు చేయాలని కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు పూనుకుందని తెలిపారు. ప్రజా పాలన అంటూ ప్రతిపక్షాల నేతలను అక్రమంగా అరెస్టు చేయడం ఏంటనీ ప్రశ్నించారు.

యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా కిషోర్

నవతెలంగాణ-దౌల్తాబాద్



రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల్లో దౌల్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షు లుగా మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు బండారు కిషోర్ ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల యూత్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి, పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇంటింటికి చేరవేసేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకుంటామని భరోసా కల్పించారు. గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్ పార్టీ కమిటీలు వేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు పార్టీ బలోపేతం చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

సకాలంలో ఆరు గ్యారంటీలు



-నేషనల్ కాంగ్రెస్ వారియర్స్ జిల్లా అధ్యక్షుడు గజబింకారి అశోక్

నవతెలంగాణ-మిరుదొడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు సకాలంలో అమలు చేస్తున్నారని నేషనల్ కాంగ్రెస్ వారియర్స్ జిల్లా అధ్యక్షుడు గజబింకారి అశోక్ అన్నారు. అక్బర్ పేట-భూంపల్లి మండలం నగరం గ్రామంలోని ప్రధాన కూడలిలో ఆరు గ్యారంటీలపై ప్రజలను ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించు కోవలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జాగోరే రవి, కొమ్ము రవీందర్, క్రాంతి కుమార్, కొమ్ము ఎల్లయ్య ముక్కపల్లి భార్గవి, యేల్పుల తిరుమలయ్య, పిల్లుట్ల శ్యాంసుందర్, కనకయ్య, పిల్లిట్ల ప్రకాష్, గెంటే హరిప్రసాద్, తండ బిక్షపతి గ్రామ పంచాయతీ సెక్రెటరీ మౌనిక ప్రజలు పాల్గొన్నారు

చర్లపల్లి తండాలో సేవాలాల్ విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-వెల్దుర్తి

వెల్దుర్తి మండల పరిధి చర్లపల్లి తండాలో శనివారం జగదాంబ మాత సంతు సేవాలాల్ విగ్రహ ప్రతిష్ట ను కావించారు. ఈ కార్యక్రమంలో తాండవాసులు సాంప్ర దాయ దుస్తులతో ఆహ్వానితు లను ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అంబేద్కర్ ఆశయాలను అనుసరించడమే నివాళులు









నవతెలంగాణ-బెజ్జంకి

దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించి ప్రపంచ దేశాలకు ధీటుగా భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు అంబేద్కరుడని, ఆయన ఆశయాలను నిత్యం అనుసరించడమే అసలైన నివాళులని ఏఎంసీ పులి క్రిష్ణ కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద మండల అంబేడ్కర్ యువజన సంఘం అధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి దినోత్సవం నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ,స్వేరోస్ నెట్ వర్క్, ప్రజా సంఘాల నాయకులు హజరై అంబేడ్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయా రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అయా గ్రామాల్లో...

మండల పరిధిలోని రేగులపల్లి, గుగ్గీల్ల, గాగీల్లపూర్, లక్ష్మీపూర్, బేగంపేట, వడ్లూర్, గూడెం, కల్లేపల్లి, గుండారం, దాచారం గ్రామాల్లో యువజన సంఘాల అధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అంబేద్కరుపై రాజకీయ ప్రభావం..!

మండల కేంద్రంలో నిర్వహించిన అంబేడ్కర్ వర్ధంతికి రాజకీయ ప్రభావం పులుముకుంది. అయా రాజకీయ పార్టీల నాయకులు అంబేడ్కర్ యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతికి ఐక్యతను మర్చి అంబేడ్కర్ విగ్రహానికి వేరువేరుగా నివాళులర్పించడం చర్చనీయాంశంగా మారింది.

బెజ్జంకి : మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద అంబేడ్కర్ యువజన సంఘం గ్రామాధ్యక్షుడు కొంకటి కుమార్ అధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానీయుడు అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించడమే ఘనమైన నివాళులని కుమార్ గ్రామ యువకులకు సూచించారు. పంచాయితీ కార్యదర్శి వంశీధర్, సంఘ కార్యవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిద్దిపేట : న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాడగొండ జనార్ధన రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పాటు స్వాతంత్ర్యం సిద్ధించిన పాకిస్తాన్ ఇప్పటికీ ఆర్థిక, రాజకీయ, సామాజిక అస్థిరతగా ఉందని, కానీ భారతదేశానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్ల స్థిరత్వంగా ప్రభుత్వాలు, ప్రజలు, శాంతియుతంగా జీవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కాంతారావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి కర్రోళ్ల బాబు, మహిళా రిప్రెసెంటేటివ్ కే.సూర్యకళ, సీనియర్ న్యాయవాదులు, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ నాయిని బాలయ్య, తుంగ కనకయ్య, ఏ.బాపూరావు, ఆత్మ రాములు, మల్లికార్జున్, ఆదినారాయణ, కమాలుద్దీన్, బాబు, సాగర్, మహిళాన్యాయవాదులు లావణ్య, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో...

ప్రపంచ జ్ఞాని, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కనకయ్య పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు ఏటి నవీన్, ఎం బాలరాజ్, పెరిక నరసింహులు, శివయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ (న్యూస్) ఆధ్వర్యంలో...

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి న్యూస్ ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ములుగు బాలరాజు, ఎస్ కనకయ్య, పి నవీన్, పి నర్సింలు, పి బాలకిషన్, శివయ్య, బాబు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో....

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్, యాదగిరి, పరశురాములు, ప్రకాష్, రమేష్, శ్రీహరి, రాకేష్, నాగేష్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో....

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం లక్ష్మి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు, షాబోద్దీన్, వాహబ్, సాంబమూర్తి, మహేందర్, సీతా బాలు, అనిల్, రాజు, ప్రవీణ్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పొన్నమల్ల రాములు, మల్లేశం, సాయి ప్రేమ్, ఆకాష్, పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్ : అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అణగారిన అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను మరువలేనివని కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. భవిష్యత్ తరాలకు కూడా అంబేద్కర్ చేసిన సేవలకు నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సహకార సంఘం అధ్యక్షులు బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి, బొజు రమాదేవి, కోమటి స్వర్ణలత, పున్న లావణ్య సది గోవిందు రవి చిత్తారి పద్మ, పాల్గొన్నారు.

పందిల్లలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మద్దూరు దూల్మిట్ట మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వల్లంపట్ల, మర్మముల, దూల్మిట్ట, మండలంలో జాల పల్లి, గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుందరగిరి స్రవంతి పరిసరాములు గౌడ్, చొప్పరి వరలక్ష్మి సాగర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి వూట్ల శ్రీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, నాయకులు తాజ్ మహమ్మద్, రాజు, తదితరులు పాల్గొన్నారు

గజ్వేల్: ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు మైసరాములు మాదిగలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల రవీందర్, మినుముల కర్ణకార్, ప్రజ్ఞాపూర్ ప్రవీణ్, పాల్గొన్నారు.

గజ్వేల్: గజ్వేల్ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి , ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఎం.సి రాజమౌళి, గజ్వేల్ మాజీ జెడ్పీటీసీ బొల్లారం ఎల్లయ్య దళిత సంఘాల నాయకులు బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

గజ్వేల్: ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని జాతీయ యువజన అవార్డు గ్రహీత జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు అన్నారు. ఆయన 68వ వర్ధంతి సందర్భంగాయువజన సంఘాలు, దళిత సంఘాలు ప్రజాసంఘాల ప్రతినిధులతో కలిసి శుక్రవారం గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ కౌన్సిలర్ బొగ్గుల చందు ప్రతినిధులు యాదగిరి, మైస రాములు, రాజు, మల్లేశం, కనకయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడేపల్లి భాస్కర్ తదితరులున్నారు.

ములుగు : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు సుతారి మహంకాళి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ములుగులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుడిగే సంజీవులు, రామగల్ల రామచంద్రం, కుత్తడి శ్రీనివాస్, తాడెం యాదయ్య, కొలెల్లి చంద్రయ్య, తూర్పుంటి నరసయ్య, తూర్పుంటి సామయ్య, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకుని నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వివిధ గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, సంఘాలు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, మాలమహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు.

జగదేవపూర్: జగదేవపూర్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి జై భీమ్ యూత్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. జై భీమ్ యూత్ కమిటీ అధ్యక్షులు మచ్చ హరీష్ ఆధ్వర్యంలో కోసాగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఓం ప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు మచ్చ గణేష్, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, కనకయ్య, మచ్చ ప్రణీత్, చక్రి, శ్రీకాంత్, పాల్గొన్నారు.

కోహెడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఫలితాలు అనుభవించని వారందరికోసం పోరాటం చేసి రాజ్యాంగంలో వారందరికీ శాశ్వత హక్కులు కల్పించిన గొప్ప మహానుభావులు, పేదరికంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి అన్ని వర్గా ప్రజల్లో ఉన్న పేదరికాన్ని, రుగ్మతలను తొలగించడానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల జాన్, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

తొగుట: ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాతగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ నిలిచారని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం తొగుట, వెంకట్రావుపేట గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విజ్ఞాని అని, ఎన్నో గ్రంథాలను చదివారని, ప్రపంచలోని రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి భారత దేశానికి సరిపడా రాజ్యాంగం నిర్మించారన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ కుర్మ యాదగిరి, నాయకులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, నందారం నరేందర్ గౌడ్, పబ్బతి వెంకట్ రెడ్డి, మంగ యాదగిరి, బోయిని శ్రీనివాస్, అల్వాల రాజిరెడ్డి, స్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తొగుట : అంబేద్కర్ జీవిత కాలమంతా దేశాభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసమె దారపోశారని అంబేద్కర్ సమతా యూత్ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన భార్య పిల్లల కోసమే కాకుండా దేశానికి దేశ ప్రజల కోసం తన మేధ స్సు ధారపోశారని గుర్తు చేశారు. తన భార్య బిడ్డలను చంపుకొని ఈ దేశ బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన త్యాగశీలి మరొకరు ఉండరేమో కొనియాడారు. ఆర్థిక, సామాజిక రాజకీయ అవకాశాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కర్ణకర్, సలహాదారుడు కిష్టయ్య, సభ్యులు అనిల్, నర్సింలు, నందు, నవీన్, భాస్కర్, నరేష్, లక్ష్మణ్, అనిల్, స్వామి, గుట్టల్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలని గజ్వేల్ ఇంచార్జి ఏసీపీ మధు అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వారు చూపిన బాటలో యువత ముందుకు సాగాలని సూచించారు.

గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్ లో..

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంపిహెచ్ఎస్ బంగ్లా వెంకటాపూర్ పాఠశాలలో అంబేద్కర్‌కు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మ శ్రీనివాస్, కృష్ణ, నర్సింలు,హెచ్ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

భారతదేశంలో మనుషులందరూ సమానమేనని కులమత, జాతివర్గ భేదాలు లేని సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. డా.బీఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనానికి యత్నం..విఫలం

నవతెలంగాణ-బెజ్జంకి



మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించడంతో, పోలీసులు అడ్డుకుని దిష్టిబొమ్మ ఆనవాళ్లను స్వాధీనపర్చుకుని విఫలం చేశారు.